



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 12 సంచిక : 270 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 4 జూన్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :270 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 4 JUNE 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# అమరావతి స్మార్ట్ సిటీకి భాగస్వామ్యం..

## రష్యా 'ఎలిమెంట్ గ్రూప్'కు నారా లోకేష్ ఆఫర్

- రష్యా సెమీకండక్టర్ దిగ్గజం ఎలిమెంట్ గ్రూప్‌తో మంత్రి లోకేష్ భేటీ
- విశాఖ, నెల్లూరు, శ్రీసిటీలలో తయారీ యూనిట్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- సెమీకండక్టర్, రోబోటిక్స్, ఎలక్ట్రానిక్ రంగాల్లో పెట్టుబడులకు ఆహ్వానం
- ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన ఎలిమెంట్ గ్రూప్
- అంతర్గత చర్చల అనంతరం తుది నిర్ణయం తీసుకుంటామని ప్రకటన



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌ను హై-టెక్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ రష్యాలో పర్యటి స్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా, మాస్కోలో రష్యాకు చెందిన ప్రముఖ సెమీకండక్టర్ల తయారీ సంస్థ 'ఎలిమెంట్ గ్రూప్' ఉన్నతస్థాయి ప్రతినిధి బృందంతో ఆయన సమావేశమ య్యారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అపార అవకాశాలను వివరిస్తూ, పలు కీలక ప్రతిపాదనలను వారి ముందుంచారు.
ఈ సమావేశంలో ఎలిమెంట్ గ్రూప్ ప్రెసిడెంట్ ఖజోవ్ ఒలెగ్, ఇతర డైరెక్టర్లతో భేటీ అయిన మంత్రి లోకేష్, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో తయారీ, డిజైన్ యూనిట్లను స్థాపించాలని ఆహ్వానించారు. భారతదేశంలో వేగంగా విస్తరిస్తున్న డిజిటల్

- మిగతా 2లో



# కోటి మందితో యోగాంధ్ర-2026: సీఎం చంద్రబాబు ప్రకటన

- జూన్ 21న కోటి మందితో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం
- 'యోగా ఫర్ హెల్తీ ఏజింగ్' థీమ్‌తో యోగాంధ్ర-2026 కార్యక్రమం
- పర్యాటక కేంద్రాలు, జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక యోగా ప్రదర్శనలు
- యోగాంధ్ర కోసం రూ.10 కోట్ల బడ్జెట్, ప్రత్యేక పోర్టల్ ప్రారంభం
- జూన్ నెలను 'యోగా నెల'గా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది భాగస్వామ్యంతో 12వ అంతర్జాతీయ యోగా దినోత్స వాన్ని 'యోగాంధ్ర-2026' పేరుతో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. జూన్ 21న జరిగే ఈ కార్యక్రమ నిర్వహణ, లక్ష్యాలపై ఆయన అమరావతిలో మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన జీవన విధానం యోగా అని, దానిని ప్రజా ఉద్యమంగా మార్చి ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ ఏడాది 'యోగా ఫర్ హెల్తీ ఏజింగ్' (వృద్ధాప్యంలోనూ ఆరోగ్యంగా జీవించడం) థీమ్‌తో యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు సీఎం చెప్పారు. "యోగా కేవలం ఒక్కరోజు కార్యక్రమం

- మిగతా 2లో



## కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణం..

### హాజరైన రాహుల్, ఖర్గే

- ప్రమాణం చేయించిన గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్
- కేబినెట్లో సిద్ధరామయ్య తనయుడికి చోటు
- ప్రమాణానికి ముందు డీకేకు ఫోన్ చేసిన సోనియా గాంధీ
- అందరినీ కలుపుకుని పనిచేస్తానని సోనియాకు హామీ ఇచ్చిన డీకే

- మిగతా 2లో



## పవన్‌పై వ్యాఖ్యలు కరెక్ట్ కాదు..

### తెలంగాణ నేతలకు చంద్రబాబు హితవు

- తెలంగాణలో పవన్ పై వ్యాఖ్యలను ఖండించిన సీఎం చంద్రబాబు
- విద్వేషాలు రెచ్చగొట్టే మాటలు మాట్లాడటం సరైన పద్ధతి కాదు
- రాష్ట్రం విడిపోయి 12 ఏళ్లయ్యాక అనవసర వివాదాలు తగదు
- అభివృద్ధి, ప్రజాసేవలో పోటీ పడాలని రాజకీయ నాయకులకు పిలుపు

- మిగతా 2లో

## ఏపీకి ఐదు రోజుల పాటు వర్ష సూచన

- 24 గంటల్లో కేరళలోకి ప్రవేశించనున్న నైరుతి రుతుపవనాలు
- మధ్యప్రదేశ్ నుంచి రాయలసీమ వరకు కొనసాగుతున్న ద్రోణి
- వీటి ప్రభావంతో ఏపీలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం

పెన్ పవర్ డెస్క్:దేశవ్యాప్తంగా ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాల రాకపై వాతావరణ శాఖ కీలక అప్‌డేట్ ఇచ్చింది. రాబోయే 24 గంటల్లో ఈ రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించనున్నట్లు అధికారులు వెల్లడించారు. తద్వారా ఇవి క్రమంగా దేశంలోని మిగతా ప్రాంతాలకు విస్తరించనున్నాయి. గురువారం నాటికి నైరుతి రుతుపవనాలు.. నైరుతి, ఆగ్నేయ అరేబియా సముద్ర ప్రాంతాలు, లక్షద్వీప్ దీవులు, కేరళతో పాటు తమిళనాడులోని కొన్ని ప్రాంతాలకు విస్తరించేందుకు అనుకూల వాతావరణం ఉందని వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. మరోవైపు, పశ్చిమ ఉత్తరప్రదేశ్ మీదుగా ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో.. మధ్యప్రదేశ్ నుంచి విదర్భ, తెలంగాణ,

- మిగతా 2లో




## ఉచిత న్యాయ సహాయం, కోర్టు ఖర్చుల బాధ్యత వైసీపీదే..

### డీఎస్సీ అభ్యర్థులకు వైఎస్ జగన్ భరోసా

- డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణకు డిమాండ్ చేశామన్న జగన్
- వైసీపీ అధికారంలోకి రాగానే అక్రమాలపై రీ-ఎంక్వైరీ చేయిస్తామని వెల్లడి
- క్రీడా కోటా ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో పారదర్శకత లోపించిందని విమర్శ

2లో





ప్రాంతీయవాదం ఉగ్రవాదం అయితే...

## మీరే ఉగ్రవాదులు

### పవన్ కల్యాణ్ పై నిరంజన్ రెడ్డి ఫైర్

- ఆంధ్రరాష్ట్ర పునాదులపై ఏర్పడిందే అసలైన ప్రాంతీయవాదం అన్న నిరంజన్ రెడ్డి
- తెలంగాణ ప్రజలు జాతీయవాదులు అని వ్యాఖ్య
- పక్క రాష్ట్ర నేతలు తెలంగాణను వెక్కిరిస్తుంటే రేవంత్ ఎందుకు మనంగా ఉన్నారని ప్రశ్న

- మిగతా 2లో



## ఢిల్లీలో భారీ అగ్ని ప్రమాదం.. 21 మంది సజీవ దహనం

- లెమన్ గ్రీన్ రెస్టారెంట్‌లో ఘటన
- పలువురికి తీవ్ర గాయాలు
- 37 మందిని కాపాడిన పోలీసులు
- మంటల్ని అదుపులోకి తెచ్చిన అగ్నిమాపక సిబ్బంది
- చినపోయిన వారికి రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రధాని

పెన్ పవర్ డెస్క్:ఢిల్లీలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో 21 మంది సజీవ దహనమయ్యారు. అనేక మందికి తీవ్ర గాయాలయ్యాయి. 10 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటి

- మిగతా 2లో

తెలంగాణ ప్రజల్లో 'తెలంగాణ' అనే భావన ఉంటుంది...

## కానీ ఆంధ్రా ప్రజల్లో 'ఆంధ్రా' అనే భావన లోపించింది

- తెలంగాణ ప్రజలను చూస్తే ముచ్చటగా ఉంటుందన్న పవన్ కళ్యాణ్
- తెలంగాణ అనే బలమైన భావన వారిలో ఉందని ప్రశంస
- ఆంధ్రాలో మాత్రం ఐక్యత లేదని, ఉప ప్రాంతీయతలే ఉన్నాయని ఆవేదన
- ఆంధ్రా ప్రజల్లో కనీసం 'ఆంధ్ర' అనే ఉమ్మడి గుర్తింపు ఉండాలన్న పవన్

పెన్ పవర్ డెస్క్:తెలంగాణ ప్రజల్లో 'తెలంగాణ' అనే బలమైన ఐక్యతా భావన ఉందని, దాన్ని చూస్తే తనకు ముచ్చట వేస్తుందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. అయితే, ఆంధ్రప్రదేశ్‌లో అలాంటి ఉమ్మడి భావన కొరవడిందని, ఇక్కడ ఐక్యతకు బదులుగా

- మిగతా 2లో




## భారత్‌పై అమెరికా మళ్లీ టారిఫ్స్..

### కేంద్రం స్పందన ఇదే..!

- వెట్టిచాకిరి చేయించి ఉత్పత్తులు తయారుచేయించారని అమెరికా ఆరోపణ
- అందుకుగానూ 12.5 శాతం పన్ను విధించాలని ప్రతిపాదన
- ఇది ఇంకా ఖరారు కాలేదని కేంద్రం ప్రభుత్వం వివరణ
- వాణిజ్య ఒప్పందం దిశగా చర్చలు సాగుతున్నట్లు వెల్లడి

పెన్ పవర్ డెస్క్:భారత వస్తువులపై అమెరికా మరోసారి అదనపు సుంకాలు విధించ నుందంటూ వస్తున్న వార్తలపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఈ విషయంపై అగ్రరాజ్యంతో నిరంతరం చర్చిస్తున్నామని, ఈ పన్నుల ప్రతిపాదన ఇంకా ఖరారు కాలేదని స్పష్టం చేసింది. కార్మికులతో వెట్టిచాకిరి చేయించి ఉత్పత్తులు తయారు చేయించారంటూ భారత్‌తో సహా 60 దేశాలపై

- మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# జగన్ కు బీఆర్ఎస్ పోయి.. కవిత వచ్చే...!

వైసీపీ అధినేత జగన్‌కు ఇరుగు పొరుగు రాష్ట్రాల మద్దతు ఉన్న విషయం తెలిసిందే. సమయం చూసుకు ని స్పందించే నాయకులు ఉన్నారు. అయితే.. ఒక్కొక్కసారి ఆయనను విమర్శించిన పొరుగు రాష్ట్ర నేతలు కూడా కనిపిస్తారు. హరీష్‌రావు, కేటీఆర్‌వంటి తెలంగాణ నాయకులు జగన్‌కు మిత్రులే అయినా.. సమయం సందర్భం చూసుకుని ఆయనను సమర్థించారు. ఒక్కొక్కసారి తీవ్రంగా విమర్శించారు. 4 వేల కోట్ల కోసం.. జగన్.. రైతులను ఫణంగా పెట్టారంటూ.. గతంలో హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. అప్పట్లో రైతులు వాడే విద్యుత్‌కు స్మార్ట్ మీటర్లు పెట్టే నిర్ణయం తీసుకున్నారు జగన్. ఇది కేంద్ర ప్రభు త్వం చెప్పడంతోనే .. చేశారని హరీష్‌రావు చెప్పారు. అంతేకాదు.. ఇలా చేస్తే.. కేంద్రం నుంచి 4 వేల కోట్ల రూపాయల మేరకు జగన్ ప్రభుత్వానికి అప్పుగా వస్తోందన్నారు. ఇది రాజకీయంగా జగన్‌కు ఇబ్బంది సృష్టించింది. ఇక, కేటీఆర్ కూడా.. ఏపీలో వైసీపీ పాలనా సమయంలో నెలకొన్న సమస్యలను ప్రస్తావించి ..ఇరుకున పడేశారు. ఏపీలో ఎక్కడ చూసినాగుంతల రోడ్లే ఉన్నాయని.. తన స్నేహితులు చెప్పారంటూ కేటీఆర్ వ్యాఖ్యానించారు. అయినప్పటికీ.. జగన్ బీఆర్ఎస్ నాయకుల తో కలివిడిగానే ఉంటున్నారన్న చర్చ ఉంది. కట్ చేస్తే.. ఇప్పుడు బీఆర్ఎస్ స్థానంలో కవిత తెరమీదికి వచ్చారు. నేరుగా జగన్‌ను ఆమె సమర్థించకపోయినా.. అసందర్భంగా ఆమె చేసిన వ్యాఖ్యలు.. వైసీపీలో చర్చకు దారితీశాయి. జగన్ రాజధాని విషయంలో చేసిన -మావిగన్- ప్రకటనను కవిత స్వాగతిస్తున్నట్టుగా మాట్లాడారు. దీనిని అడ్డు పెట్టుకుని కూటమి ప్రభుత్వంపైనా ముఖ్యంగా సీఎం చంద్రబాబుపైన, రాజధాని అమరావతిపైనా విమర్శలు గుప్పించారు. దీంతో వైసీపీ నాయకులు తమ కు బూస్ట్ వచ్చిందని అనుకుంటున్నారు. కానీ, ఇది వాపే తప్ప బలుపు కాదని.. తెలంగాణ నాయకులను విశ్వసించడం సరికాదని చెబుతున్న వారు కూడా ఉన్నారు. ఎప్పుడు ఎలాంటి టర్న్ తీసుకుంటారో తెలియని.. కవిత గారి లాంటి నాయకులను నమ్మితే.. నిండా మునగడం కాయమ ని అంటున్నారు. కాబట్టి.. కవిత ఏదో చెప్పారని.. చంద్రబాబుపై విమర్శలు గుప్పించారని.. పొంగిపోతే.. అది మొత్తానికే ఇబ్బంది అవుతుందని చెబుతున్న నాయకులు కూడా ఉన్నారు.

## ఉచిత న్యాయ సహాయం, కోర్టు ఖర్చుల బాధ్యత వైసీపీదే..

డీఎస్సీ పరీక్షల్లో తీవ్ర అన్యాయం జరిగిందంటూ ఆందోళన చెందుతున్న అభ్యర్థులకు తమ మద్దతు ఉంటుందని వైసీపీ అధినేత జగన్ ప్రకటించారు. బాధితుల పక్షాన నిలిచి వారికి అవసరమైన ఉచిత న్యాయ సహాయాన్ని అందిస్తామని, కోర్టు ఖర్చులన్నింటినీ తమ పార్టీయే భరిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. డీఎస్సీ అక్రమాలపై ఇప్పటికే సీబీఐ విచారణకు డిమాండ్ చేశామని గుర్తుచేసిన ఆయన.. భవిష్యత్తులో తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ అక్రమాలపై రీ-ఎంక్వైరీ చేయించడంతో పాటు, కేసుల దర్యాప్తు కోసం ప్రత్యేక కమిషన్ కూడా వేయిస్తామని స్పష్టం చేశారు.

క్రీడా కోటా ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో పారదర్శకత పూర్తిగా లోపించిందని జగన్ తీవ్రంగా విమర్శించారు. ఎలాంటి పరీక్షలు లేకుండా కేవలం సర్టిఫికెట్ల ఆధారంగానే ఉద్యోగాలు ఇస్తామంటూ ప్రభుత్వం జీవో ఇచ్చిందని, చంద్రబాబు తనకు కావలసిన వారికి లబ్ధి చేకూర్చడానికే ఈ గేట్లు తెరిచారని ఆరోపించారు. అనుకున్న వారికి ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి కాగానే, మళ్లీ పాత జీవోను మార్చేసి కొత్త జీవోను తీసుకురావడంలో ఉన్న అంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో పాలకుల స్వార్థం స్పష్టంగా కనిపిస్తోందని మండిపడ్డారు. ప్రస్తుత డీఎస్సీ నిర్వహణలో లీకేజీల దగ్గర నుంచి అనేక అవకతవకలు బయటపడుతున్నాయని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల్లో మొదటి ర్యాంకు సాధించిన అభ్యర్థులకు కూడా ఉద్యోగాలు రాలేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు రాలేదనే నెపంతో ఫస్ట్ ర్యాంకర్లను పక్కన పెట్టారని ప్రభుత్వం చెబుతుంటే.. మరి అదే అభ్యర్థులు న్యాయం కోసం కోర్టులను ఎందుకు ఆశ్రయిస్తున్నారని ప్రశ్నించారు. అభ్యర్థుల ఫిర్యాదులకు ప్రభుత్వం నుంచి సరైన సమాధానాలు కరవయ్యాయని, అధికారుల తీరులో తీవ్ర లెక్కలేనితనం కనిపిస్తోందని జగన్ దుయ్యబట్టారు.

# అమరావతి స్మార్ట్ సిటీకి భాగస్వామ్యం..

- మొదటి పేజి తరువాయి

రవాణా, బ్యాంకింగ్ వ్యవస్థలకు అవసరమైన ఆర్ఎఫ్ఐడీ ట్యాగ్‌లు, స్మార్ట్ కార్డ్ మైక్రోచిప్‌ల తయారీ కోసం విశాఖపట్నంలో ఒక ఎలక్ట్రానిక్ కాంపోనెంట్ అసెంబ్లీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే, దేశీయంగా పెరుగుతున్న ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ), సోలార్ కన్వర్టర్ల మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకుని నెల్లూరులో సెమీకండక్టర్ పరికరాల తయారీ యూనిట్‌ను స్థాపించాలని ప్రతిపాదించారు.

ఇప్పటికే శ్రీసిటీలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఆటోమోటివ్, అసెంబ్లింగ్ పరిశ్రమలకు రోబోటిక్స్, ఆటోమేషన్ సేవలు అందించేందుకు ఎలిమెంట్ గ్రూప్ తమ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని లోకేష్ సూచించారు. దీనికి తోడు, కమ్యూనికేషన్, ఏరోస్పేస్ రంగాలకు అవసరమైన మాడ్యులర్ కాంపోనెంట్లపై దృష్టి సారిస్తూ వైజాగ్ హై-టెక్ కారిడార్‌లో ఒక మైక్రోఎలక్ట్రానిక్స్ డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అమరావతి స్మార్ట్ సిటీ నిర్మాణంలో భాగంగా హార్డ్‌వేర్, ఐఓటీ మౌలిక సదుపాయాల కల్పనలో భాగస్వాములు కావాలని, ఇందుకు అవసరమైన మైక్రోకంట్రోలర్లు, డేటా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను సరఫరా చేయాలని కోరారు. మంత్రి లోకేష్ ప్రతిపాదనలపై ఎలిమెంట్ గ్రూప్ ప్రెసిడెంట్ ఖజోవ్ ఒలెగ్ సానుకూలంగా స్పందించారు. భారత్‌లో తమ కార్యకలాపాలను విస్తరిస్తున్నామని, ఇప్పటికే భారత టెక్ సంస్థలతో కలిసి సెమీకండక్టర్ పంపిణీ నెట్‌వర్క్‌లను నడుపుతున్నట్లు వివరించారు. దక్షిణాసియా మార్కెట్‌పై ప్రత్యేక దృష్టి సారించామని, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలు ఆకర్షణీయంగా ఉన్నాయని తెలిపారు. తమ సంస్థ ఉన్నతస్థాయి బృందంతో ఈ ప్రతిపాదనలపై సమగ్రంగా చర్చించి, త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని ఎలిమెంట్ గ్రూప్ ప్రతినిధులు హామీ ఇచ్చారు. మాస్కో కేంద్రంగా 2019లో ఏర్పాటైన ఎలిమెంట్

గ్రూప్, రష్యాలో అగ్రగామి సెమీకండక్టర్ సంస్థగా గుర్తింపు పొందింది. ఈ సంస్థకు 30కి పైగా డిజైన్, మాన్యుఫ్యాక్చరింగ్ కేంద్రాలు ఉండగా, 9 వేల మందికి పైగా నిపుణులు పనిచేస్తున్నారు. 2025 ఆర్థిక సంవత్సరంలో సంస్థ సుమారు రూ. 5,090 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. ఈ భేటీతో ఏపీకి సెమీకండక్టర్ రంగంలో భారీ పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

## ప్రాంతీయవాదం ఉగ్రవాదం అయితే... మీరే ఉగ్రవాదులు

ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. "ఆంధ్రరాష్ట్ర పునాదులపై ఏర్పడిందే అసలైన ప్రాంతీయవాదం. ప్రాంతీయవాదం ఉగ్రవాదం అయితే, మొదట మీరే ఉగ్రవాదులు అవుతారు" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. నాటి రాచరికపు పాలన అంతమై, తెలంగాణ భారతదేశంలో విలీనం కావాలని ప్రాణాలర్పించి పోరాటం చేసిన జాతీయవాదులు తమ తెలంగాణ ప్రజలని నిరంజన్ రెడ్డి అన్నారు. నాటి కాలంలో తమను బలవంతంగా ఆంధ్ర ప్రాంతంతో విలీనం చేశారని.. ఆ తర్వాత జరిగిన అన్యాయాలు, దుర్మార్గాల నుంచి విడిపోవాలనే ఇక్కడి ప్రజలు పోరాడారు తప్ప, తెలంగాణ ప్రజలు ప్రాంతీయవాదులు కారని ఆయన తేల్చి చెప్పారు. పక్క రాష్ట్రాల నాయకులు వచ్చి మన గడ్డపై నిలబడి తెలంగాణ సమాజాన్ని వెక్కిరిస్తుంటే.. ముఖ్యమంత్రి హోదాలో ఉండి కూడా మౌనంగా చూస్తున్న రేవంత్ రెడ్డి తెలంగాణకు పెద్ద ద్రోహి అని నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. ఈ వ్యవహారంలో మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించిన తీరును అభినందించిన ఆయన.. మిగతా మంత్రులు ఎందుకు నోరు మెదపడం లేదని నిలదీశారు. "తెలంగాణ మంత్రుల నోళ్లకు ఏమైనా పక్షవాతం వచ్చిందా?" అని ఘాటుగా ప్రశ్నించారు.

రాష్ట్రంలో అధికార పక్షం, ప్రతిపక్షాల మధ్య ఎన్ని రాజకీయ విభేదాలైనా ఉండొచ్చని.. కానీ, పొరుగు రాష్ట్రాల నేతలు వచ్చి తెలంగాణను అవమానిస్తుంటే అందరూ ఏకతాటిపైకి వచ్చి ఖండించకపోవడం దారుణమన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ తెలంగాణ ప్రజల పక్షానే నిలబడుతుందని స్పష్టం చేసిన ఆయన.. ప్రభుత్వ వైఫల్యాలను, తెలంగాణకు జరుగుతున్న అవమానాలను సోషల్ మీడియా వేదికగా గట్టిగా ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చారు.

## ఏపీకి ఐదు రోజుల పాటు వర్ష సూచన

- మొదటి పేజి తరువాయి

రాయలసీమ మీదుగా ఉత్తర తమిళనాడు వరకు ఒక ద్రోణి కొనసాగుతోంది. దీని ప్రభావంతో రాబోయే ఐదు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కొన్ని చోట్ల బలమైన ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే సూచనలు ఉన్నాయని వెల్లడించారు. ప్రస్తుతం పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ పేర్కొంది. రుతుపవనాల విస్తరణతో ఎండల తీవ్రత తగ్గి, ఉష్ణోగ్రతలు క్రమంగా తగ్గుముఖం పట్టనున్నాయి.

# కోటి మందితో యోగాంధ్ర-2026: సీఎం చంద్రబాబు ప్రకటన

- మొదటి పేజి తరువాయి

కాదు, ప్రతి వ్యక్తి నిత్య సాధనగా మార్చుకోవాలి. ఈ లక్ష్యంతో జూన్ నెలను 'యోగా నెల'గా ప్రకటిస్తున్నాం. జూన్ 7 నుంచి 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు జరుగుతాయి" అని వివరించారు. ప్రధాన కార్యక్రమం అమరావతిలో కృష్ణానది పశ్చిమ బైపాస్ వంతెనపై 25 వేల మందితో నిర్వహిస్తామని, ప్రతి జిల్లా కేంద్రంలో 2 వేల నుంచి 3 వేల మందితో కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఎన్‌టీఆర్ జిల్లాలో పోలీసు సిబ్బంది, కోనసీమలో రైతులు వంటి ప్రత్యేక వర్గాలతో పాటు ఉండవల్లి గుహలు, శ్రీశైలం వంటి 56 పర్యాటక ప్రాంతాల్లోనూ యోగా కార్యక్రమాలు నిర్వహించి 'యోగా-టూరిజం'ను ప్రోత్సహిస్తామన్నారు. యోగాంధ్ర-2026 విజయవంతం కోసం రూ.10 కోట్ల ప్రత్యేక బడ్జెట్ కేటాయించామని, స్వర్ణాంధ్ర-2047 విజన్‌లో భాగంగా రాష్ట్రంలో 10 లక్షల మంది సర్టిఫైడ్ యోగా సాధకులను, 2.50 లక్షల మంది ట్రైనర్లను తయారు చేయడమే లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రముఖ ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు సలహాలు, సేవలు తీసుకుంటున్నామని, ఆయన రూపొందించిన 168కి పైగా వీడియోలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. 81424 04888 వాట్సాప్ నంబర్‌కు 'ఎఱ' అని మెసేజ్ పంపిస్తే యోగా వీడియోలు పొందవచ్చని సూచించారు.

ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా yogandhra.ap.gov.in పోర్టల్‌ను ప్రారంభించామని, ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఇషా ఫౌండేషన్, బ్రహ్మకుమారీస్ వంటి సంస్థల భాగస్వామ్యం కూడా తీసుకుంటున్నట్లు సీఎం వెల్లడించారు. గతేడాది యోగాంధ్ర కార్యక్రమానికి 2.44 కోట్ల మంది నమోదు చేసుకున్న స్ఫూర్తితో ఈసారి కూడా కార్యక్రమాన్ని విజయవంతం చేసి, యోగాను 365 రోజుల ఉద్యమంగా కొనసాగిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు.

## కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణం.. హాజరైన రాహుల్, ఖర్గే

కర్ణాటక నూతన ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. లోక్ భవన్‌లోని గ్లాస్ హౌస్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ ఆయనతో ప్రమాణం చేయించారు. డీకే శివకుమార్ రాజ్యాంగం చేతపట్టుకుని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ, మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అజారుద్దీన్, మల్లు భట్టివిక్రమార్క తదితరులు హాజరయ్యారు. డీకే శివకుమార్ కేబినెట్‌లో మాజీ సీఎం సిద్ధరామయ్య తనయుడు యతీంద్రకు చోటు దక్కింది. పరమేశ్వర ఏకైక ఉపముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. కర్ణాటక కొత్త మంత్రివర్గంలో 12 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారానికి ముందు కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ తనకు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారని డీకే శివకుమార్ వెల్లడించారు. పార్టీలో అందరినీ కలుపుకుని ముందుకు సాగాలని ఆమె సూచించినట్లు తెలిపారు. తన నాయకత్వంపై సోనియా గాంధీ పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారని ఆయన పేర్కొన్నారు. ప్రమాణ స్వీకారానికి ముందు డీకే శివకుమార్ విలేకరులతో మాట్లాడుతూ, "సోనియా గాంధీ నాతో ఫోన్‌లో మాట్లాడారు. మొదటి నుంచి నాపై ఆమెకు చాలా నమ్మకం ఉంది. నన్ను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించింది సోనియానే. అందరినీ కలుపుకుని పనిచేయాలని ఆమె సూచించారు. ఆమె నమ్మకాన్ని నిలబెడతానని, అందరినీ కలుపుకుని ముందుకు వెళతానని నేను హామీ ఇచ్చాను" అని వివరించారు.

# భారత్‌పై అమెరికా మళ్లీ టారిఫ్స్..

- మొదటి పేజి తరువాయి

సెక్షన్ 301 కింద అదనపు సుంకాలు విధించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ యంత్రాంగం ప్రతిపాదించిన విషయం తెలిసిందే.

దీనిపై కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ స్పందిస్తూ అమెరికాతో వాణిజ్య ఫ్రేమ్‌వర్క్ ఒప్పందాన్ని ఖరారు చేసేందుకు చర్చలు కొనసాగుతున్నాయని తెలిపింది. ఈ పన్నుల ప్రతిపాదన ఇంకా ప్రజాభిప్రాయ సేకరణ దశలోనే ఉందని పేర్కొంది. సంబంధిత వర్గాలు 2026 జూన్ 22లోపు తమ విజ్ఞప్తులను సమర్పించవచ్చని, జులై 7 తర్వాతే అమెరికా తుది నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేసింది.

ఇప్పటికే సెక్షన్ 232 కింద ఉన్న కొన్ని ఉత్పత్తులకు ఈ కొత్త పన్నుల నుంచి మినహాయింపు లభించింది. అలాగే టెక్స్‌టైల్ రంగానికి అమెరికా ప్రత్యేక వెసులుబాటును ప్రతిపాదించింది. దీని ప్రకారం

నిర్దేశిత పరిమాణంలోని దుస్తుల దిగుమతులపై తక్కువ పన్ను రేట్లు విధించే అవకాశం ఉంది. పరస్పర వాణిజ్య ఒప్పందాలు అంగీకరించే దేశాలకు ఈ పన్ను 10 శాతంగా ఉంటుంది. ప్రస్తుతానికి చర్చలు నడుస్తున్నందున ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భారత్ వెల్లడించింది.

## పవన్‌పై వ్యాఖ్యలు కరెక్ట్ కాదు..

తెలంగాణలో ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని కొందరు రాజకీయ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు సరైన పద్ధతి కాదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హితవు పలికారు. ఇలాంటి మాటలతో అనవసర సమస్యలు సృష్టించవద్దని, ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు ఫలించవని ఆయన స్పష్టం చేశారు.

తెలంగాణకు చెందిన బీఆర్ఎస్ పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో తన యూనిట్‌ను ఏర్పాటు చేసుకుందని చంద్రబాబు గుర్తుచేశారు. అప్పుడు ఏపీలో ఎలాంటి అభ్యంతరాలు తెలపలేదన్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఉమ్మడి రాష్ట్రం విడిపోయి ఇప్పటికే 12 ఏళ్లు దాటిపోయిందని.. ఈ సుదీర్ఘ కాలంలో ఎవరెవరు ఏం చేశారనేది రెండు రాష్ట్రాల ప్రజలకు చాలా స్పష్టంగా తెలుసని ఆయన వ్యాఖ్యానించారు. ఏవైనా సమస్యలు లేదా భేదాభిప్రాయాలు ఉంటే రాజకీయంగా, లాజికల్‌గా ముందుకెళ్లాలి తప్ప.. ఇలాంటి వ్యాఖ్యలతో రాష్ట్రాల్లో ఉన్న ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టవద్దని సూచించారు. "తెలంగాణలో పవన్ కళ్యాణ్ గారిపై కొందరు రాజకీయ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు సరైన పద్ధతి కాదు. ఇలాంటి మాటలు మాట్లాడి లేనిపోని సమస్యలు సృష్టించకూడదు. రెండు రాష్ట్రాలుగా విడిపోయిన తర్వాత ఇప్పుడు అనవసరంగా మాట్లాడి విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తున్నారు. కానీ అది సాధ్యం కాదు. ఏ ప్రాంతానికి ఎవరు ఏం చేశారో ప్రజలకు బాగా తెలుసు. నేను ఇటీవలే తమిళనాడులో ఎన్నికల ప్రచారానికి వెళ్లి వచ్చాను. అక్కడకు కర్ణాటకతో పాటు దేశంలోని అన్ని ప్రాంతాల నేతలు వచ్చారు. కర్ణాటక నుంచి డీకే శివకుమార్ కూడా వచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఉన్నాయి. ఆ బీఆర్ఎస్ జాతీయ పార్టీ అని చెప్పి ఆంధ్రప్రదేశ్‌లో కూడా విస్తరిస్తామని అన్నారు. మరి ఇప్పుడు ఎందుకిలా మాట్లాడుతున్నారో నాకైతే అర్థం కావడం లేదు. ఇది సరైన విధానం కాదు. ఈ రోజు అమెరికా, ఆస్ట్రేలియా, యూకే వంటి దేశాల్లో ఎంతోమంది తెలుగువారు రాజ్యాంగ పదవుల్లో ఉన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాల్లో మనవాళ్లు పదవులు చేపట్టి, అక్కడి రాజ్యాంగం ప్రకారం పనిచేస్తున్నారు. ప్రజలకు ఎవరు మంచి సేవ చేస్తే వారే ఆయా ప్రాంతాల్లో నాయకులు అవుతారు. రాజకీయ నాయకులు అభివృద్ధిలో, ప్రజా సేవలో పోటీ పడాలి. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంపై దృష్టి పెట్టాలి. అంతేకానీ ఇలాంటి విమర్శలతో ప్రజల మధ్య దూరం పెంచకూడదు" అని చంద్రబాబు హితవు పలికారు.

# ఢిల్లీలో భారీ అగ్ని ప్రమాదం.. 21 మంది సజీవ దహనం

- మొదటి పేజి తరువాయి

వరకు 40 మందిని కాపాడారు. మాలవీయనగర్‌లోని లెమన్ గ్రీన్ రెస్టారెంట్‌లో ఉదయం 9 గంటల సమయంలో మంటలు చెలరేగుతున్నట్లు గుర్తించారు.

సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రస్తుతం మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చాయి. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు షార్ట్ సర్క్యూటే కారణమై ఉండొచ్చని ప్రాథమికంగా

నిర్ధారించారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చనిపోయిన వారి కుటుంబాలకు రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స కోసం రూ.50 వేలు అందజేస్తామన్నారు.

## తెలంగాణ ప్రజల్లో 'తెలంగాణ' అనే భావన ఉంటుంది... కానీ ఆంధ్రా ప్రజల్లో 'ఆంధ్రా' అనే భావన లోపించింది

- మొదటి పేజి తరువాయి

ఉప ప్రాంతీయతలు, కులాల ప్రాబల్యం ఎక్కువగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. బుధవారం విజయవాడలో మీడియాతో మాట్లాడిన పవన్, రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల మధ్య ఉన్న ప్రాంతీయ అస్తిత్వంపై ఆసక్తికర విశ్లేషణ చేశారు. "తెలంగాణ ప్రజలను చూస్తే ఎందుకు ముచ్చటేస్తుందంటే, వారిలో తెలంగాణ అనే భావన ఉంటుంది. తమిళులకు వారి భాషా, ప్రాంతంపై అభిమానం ఉంటుంది. కానీ, ఆంధ్రప్రదేశ్‌లో 'ఆంధ్రా' అనే ఉమ్మడి భావన కొరవడింది. ఇక్కడ సబ్-రీజనలిజం, కులతత్వమే ఎక్కువ" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను 'జై ఆంధ్ర' అని నినాదం ఇచ్చింది కూడా అందుకేనని పవన్ స్పష్టం చేశారు. కనీసం 'మేమంతా ఆంధ్ర' అనే ఒక ఉమ్మడి గుర్తింపు రాష్ట్ర శ్రేయస్సు కోసం అవసరమని తాను భావిస్తున్నట్లు తెలిపారు. తన సూచనను ఉన్మాద స్థాయికి తీసుకెళ్లమని కాకుండా, రాష్ట్రం కోసం కనీస ఐక్యతను పెంపొందించుకోవాలనే ఉద్దేశంతోనే ఆ మాట చెప్పానని వివరించారు. ఈ రకమైన ఉప ప్రాంతీయతలతో రాష్ట్రం ఇప్పటికే అన్ని రకాలుగా విడిపోయిందని, ఇకనైనా కలపడానికే ప్రయత్నించాలని ఆయన అన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## వెన్నెల పాలెం ఎంపీపీ పాఠశాలలో పూర్వ విద్యార్థులు శ్రమదానం...



- పాఠశాలలో పూర్వపు విద్యార్థుల శ్రమదానం మరేందరోకో ఆదర్శం...
- స్థానిక ఎస్సై వై.తారకేశ్వరరావు

**నాతవరం,పెన్ పవర్ (జూన్ 03):** వెన్నెల పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల శ్రమదానం ఎంతో అభినందనీయమని స్థానిక ఎస్సై వై.తారకేశ్వరరావు అన్నారు.బుధవారం మండలంలో గల వెన్నెల పాలెం ఎంపీపీ పాఠశాలలో పాఠశాలలు పునః ప్రారంభం కానున్న సందర్భంగా పాఠశాలల్లో పరిశుభ్రత పెంపొందించే భాగంగా పూర్వపు విద్యార్థులతో పాటు కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా స్థానిక పోలీసు వారు కూడా పాల్గొని శ్రమదానం చేశారు.ఈ సందర్భంగా ఎస్సై తారకేశ్వర మాట్లాడుతూ వెన్నెల పాలెం మండల పరిస్థితి ప్రాథమిక పాఠశాలలో విద్యాభ్యసించిన పూర్వపు విద్యార్థులు తమ పాఠశాల పట్ల ఉన్న అనుబంధాన్ని చాటుతూ శ్రమదానం తో పాటు పాఠశాలకు రంగులు వేయించడం, పచ్చదనం పెంపొందించేలా గార్డెనింగ్ పనులు నిర్వహించడం ద్వారా పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించారని అన్నారు. ఈ పాఠశాలకు ఎంతో చరిత్ర ఉందని,ఈ పాఠశాలలో విద్యాభ్యసించిన సుమారు 15 మంది వైద్య వృత్తిలో,12 మంది ఉపాధ్యాయ వృత్తిలో,మరో ఐదుగురు సైనిక దళాల్లో సేవలందిస్తున్నారని, 25 మందికి పైగా సాఫ్ట్వేర్ రంగంలో ఉన్నత స్థానాల్లో పనిచేస్తుండగా మరికొందరు విదేశాల్లో ఉద్యోగాలు చేస్తూ స్థిరపడ్డారని అన్నారు.తాము విద్య అభ్యసించిన పాఠశాల అభివృద్ధి కోసం పూర్వపు విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి సహకరించడం ఆదర్శనీయమని గ్రామస్తులతో పాటు ప్రజా ప్రతినిధులు ప్రశంసించడం జరిగిందని అన్నారు.వీరు స్ఫూర్తి మరి మరెందరోకో ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. దీనివల్ల పాఠశాల మరింత ఆకర్షణీయంగా మారడమే కాకుండా విద్యార్థుల్లో పరిశుభ్రత, పచ్చదనం తమ పాఠశాల పట్ల బాధ్యతయుతమైన భావన పెంపొందితుందని వ్యాఖ్యానించారు. ఇదే విధముగా మండలంలో గల పాఠశాలల్లో చదివిన పూర్వ విద్యార్థులు వచ్చి పాఠశాలల పరిశుభ్రతలో భాగస్వాములు కావాలని,యువత,పిల్లలు చదువుతోనే మంచి భవిష్యత్తు పొందగలరని,ప్రతి ఒక్కరు సహకరించి పిల్లలను పాఠశాలలకు పంపాలని కోరారు.

## ఓటరు జాబితా సవరణపై టీడీపీ బూత్ స్థాయి సమావేశం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్ 3:** అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు పాడేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి సూచనలతో మండల అధ్యక్షుడు పొత్తూరు కొండలరావు ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని 16 పంచాయతీల పరిధిలోని 56 బూత్‌ల బూత్ యూనిట్ ఇన్‌చార్జులు, బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌చార్జులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బీఎల్వోలను నియమించి ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై దిశానిర్దేశం చేశారు. ఓటరు జాబితాలో చేర్పులు, మార్పులు, డబుల్ ఎంట్రీల తొలగింపు, మరణించిన వారి పేర్ల తొలగింపు, 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతకు కొత్త ఓటరు నమోదు వంటి అంశాలపై ఇంటింటి సర్వే నిర్వహించాలని సూచించారు. వివాహాల కారణంగా లేదా ఉద్యోగాల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి వివరాలను కూడా సేకరించాలని మండల అధ్యక్షుడు పొత్తూరు కొండలరావు తెలిపారు.ఈ సమావేశంలో కోఆపరేటివ్ సొసైటీ శాఖ చైర్మన్ మొట్టడం నూకరాజు, టీడీపీ ప్రధాన కార్యదర్శి పసుపులేటి నాగమణి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు ముర్ల కోటేశ్వరరావు, మండల క్లస్టర్ ఇన్‌చార్జి వాడేల పాండురాజు, జిల్లా ఎస్టీ సెల్ కార్యవర్గ సభ్యుడు కొర్ర బలరాం, ముక్కల మహేష్, శెట్టి రామారావు, ఎం. రాంబాబు, కాకూరి వెంకటరమణ, ఎం. భూపతి, ఎం. సంతోషి, కొర్ర పాండురాజు, గద్దూరి బాలయ్య పడాల్, జి. నాగేశ్వరరావు, ఎస్. రంగారావు, గెమ్మెలి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం కీలకం

**ప్రపంచ పర్యావరణ దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ అభిషిక్త్ కిశోర్**




**విశాఖ దక్షిణం,పెన్ పవర్,జూన్ 3:** ర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, సహజ వనరుల సంరక్షణలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ పిలుపునిచ్చారు. పరిశుభ్ర మైన, హరిత వాతావరణాన్ని భావితరాలకు అందించడం సమాజం మొత్తంపై ఉన్న బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం-2026 సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీపీసీబీ) విశాఖపట్నం విభాగం రూపొందించిన అవగాహన పోస్టర్‌ను బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అభిషిక్త్ కిశోర్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తదితర ఉన్నతాధికారులు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవం థీమ్ అయిన ""“ప్రకృతి స్ఫూర్తితో -- వాతావరణ పరిరక్షణ కోసం, మన భవిష్యత్తు కోసం”

సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పోస్టర్‌ను రూపొందించినట్లు తెలిపారు. పర్యావరణానికి ముప్పుగా మారుతున్న ప్లాస్టిక్, వాయు, నీటి, నేల, శబ్ద కాలుష్యాలతో పాటు నిర్మాణ వ్యర్థాల ప్రభావంపై ప్రజలకు అవగాహన కల్పించే అంశా లను ఇందులో పొందుపరిచినట్లు వివరించారు.

చెట్ల పెంపకం, ఒక్కసారి వినియోగించే ప్లాస్టిక్‌కు దూరంగా ఉండటం, వ్యర్థాలను వేర్వేరుగా సేకరించడం, నీటి సంరక్షణ, పర్యావరణహిత రవాణా వినియోగం, నేల పరిరక్షణ వంటి చర్యలను ప్రోత్సహించే సందేశాలను పోస్టర్ ద్వారా ప్రజలకు చేరవేస్తున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానం, హరిత సమాజాల నిర్మాణం, పునరుత్పాదక ఇంధన వినియోగం, స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతాయని అధికారులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ముకుందరావు, ఈపీడీసీఎల్ సీఎండీ ఇమ్మడి పృథ్వీతేజ్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, వీఎంఆర్డీఏ కమిష నర్ తేజ్ భరత్, డీసీపీలు లతామా ధురి, మణికంఠ, డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, ఆర్డీవో శేషశైలజ తదితరులు పాల్గొన్నారు.

## శ్రమదానం తో రోడ్డు మరమత్తు

**తక్షణమే సీసీ లేదా బీటీ రోడ్డు మంజూరు చేయాలని గ్రామస్తుల విజ్ఞప్తి**



**దుంబ్రిగుడ,పెన్ పవర్,జూన్,3:-** దుంబ్రిగుడ మండలంలోని కొల్లాపుట్టు పంచాయతీ పరిధిలో ఉన్న కుమిడికుంటి గ్రామానికి సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి శ్రమదానంతో రోడ్డును మరమ్మతు చేసుకున్నారు. ఎన్నో సంవత్సరాలుగా సరైన రహదారి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామ ప్రజలు తమ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.గ్రామస్తుల వివరాల ప్రకారం, 2016-17 సంవత్సరాల్లో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ పనులు పూర్తిస్థాయిలో జరగలేదు. కొంతమేర పనులు నిర్వహించినట్లు చేసి మధ్యలో డస్ట్ పోసి పనులను నిలిపివేశారని వారు ఆరోపించారు. అనంతరం పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఎలాంటి పరిష్కారం లభించలేదని తెలిపారు.

గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ వంతాల సీతారాం మాట్లాడుతూ, గతంలో వేసిన రోడ్డు భారీ వర్షాల కారణంగా పూర్తిగా దెబ్బతినడంతో ప్రస్తుతం రాకపోకలు అత్యంత ప్రమాదకరంగా మారాయని తెలిపారు. ముఖ్యంగా రోడ్డు మలుపుల వద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని పేర్కొన్నారు.

రోడ్డు మరింత దెబ్బతినకుండా ఉండేందుకు గ్రామస్తులే శ్రమదానంతో పెద్ద బండరాళ్లు పేర్చి రక్షణ గోడ నిర్మించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. అలాగే భారీ వర్షాలకు కొట్టుకుపోయిన రోడ్డుపై మట్టిని పోసి తాత్కాలికంగా రాకపోకలు కొనసాగించేలా చర్యలు చేపట్టారు. అయితే ఇది శాశ్వత పరిష్కారం కాదని, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి నాణ్యమైన రహదారి నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు వెళ్లాల్సి వచ్చినప్పుడు, గర్భిణీలు, వృద్ధులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కుమిడికుంటి గ్రామానికి సీసీ రోడ్డు లేదా బీటీ రోడ్డు మంజూరు చేసి గ్రామ ప్రజల రవాణా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి కుమిడికుంటి గ్రామానికి నాణ్యమైన రహదారి సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరారు.ఈ శ్రమదాన కార్యక్రమంలో గ్రామస్తులు వంతాల సీతారాం (ఆటో డ్రైవర్), వంతాల చిన్నయ్య, వంతాల దాసు (పీసా కమిటీ కార్యదర్శి), వంతాల నర్సులు, కొర్రా శాంతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెను ప్రకారం భోజనాలు అందించాలి

- మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం.
- మండల విద్యాశాఖ అధికారి బి త్రినాధ రావు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్ 03.** ముంచంగిపుట్టు మండలంలో గల అన్ని పాఠశాలలో ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం సక్రమంగా అందించాలని మండల విద్యాశాఖ అధికారి బి త్రినాధ రావు అన్నారు. మండల కేంద్రంలో గల బాలికల పాఠశాల1 లో బుధవారం మధ్యాహ్న భోజన నిర్వాహకులుకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం జరిగాయి. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, వ్యక్తిగత పరిశుభ్రత కలిగి వంటలు వండాలని అన్నారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులు వంట నియమ జాగ్రత్తలను పాటిస్తూ సక్రమంగా విధి నిర్వహించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వంటలు జాగ్రత్తలు, వంట సామాగ్రి వినియోగం, పరిశుభ్రత, పాఠశాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, భోజన తయారీ విధానం, కూరలు వాటి తయారీ విధానం వంటి వాటిపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ సిఆర్పిలు మరియు ఆఫీసు సిబ్బంది, మధ్యాహ్న భోజన నిర్వాహకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం

**అరకులోయలో కొట్టుకుపోయిన కల్వర్టు**

**గిరిజన గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు**

**అరకులోయ పెన్ పవర్ 3:** అరకువేలి మండలం లోతేరు పంచాయితీలో రోడ్డు కాంట్రాక్టుల ఘోర నిర్లక్ష్యం బయటపడింది. నిబంధనల ప్రకారం పనులు చేయకపోవడం నాణ్యత లోపం కారణంగా స్థానిక కల్వర్టు ఒక్కసారిగా వరద తాకిడికి కొట్టుకుపోయింది. స్థానిక ప్రజలు తెలిపిన వివరాలు ప్రకారం ఈ కల్వర్టు నిర్మాణంలో కాంట్రాక్ట్ తీవ్ర నిర్లక్ష్యం వహించారు. పనులు పూర్తి చేయకుండా అరకొరగా వదిలేయడం వేసిన కల్వర్టు లో నాణ్యత లేకపోవడం వల్ల కురిసిన సాధారణ వర్షాలకే కల్వర్టు పూర్తిగా కొట్టుకుపోయింది. దీనివల్ల లోతేరు పంచాయతీ పరిధిగల అంటిపార్టి ,ముసిరిగూడ. దుద్దుకోండి , అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అత్యవసర పరిస్థితులకు వెళ్లాలన్న నిత్యవసర సరుకులు తెచ్చుకోవాలన్న గిరిజనులు వాగు దాటలేక ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని జీవిస్తున్నారు. ఉన్నత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని తాత్కాలికంగా నైనా రాకపోకలు సాగేలా మార్గం ఏర్పాటు చెయ్యాలని స్థానిక మాజీ వార్డ్ మెంబర్ కొర్ర. స్వామి, సుబ్బారావు, గంగు నాయుడు తదితరు డిమాండ్ చేశారు.



## పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణంలో ప్రజలు భాగస్వామ్యం కావాలి....

**మండల అభివృద్ధి అధికారి ఎం.సత్య శ్రీనివాస్...**



**నాతవరం,పెన్ పవర్ (జూన్ 03):** పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని మండల అభివృద్ధి అధికారి ఎం సత్య శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలో గల మాధవ నగరం గ్రామంలో స్వచ్ఛ పదం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన రహదారుల ఇరువైపులా పేరుకుపోయిన చెత్తను తొలగించడంతోపాటు కాలువలను శుభ్రం చేశారు. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన అవసరం పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి సత్య శ్రీనివాస మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబం తడి – పొడి చెత్తను వేరువేరుగా సేకరించి పంచాయతీ సిబ్బందికి అందించాలని సూచించారు. అంతేకాకుండా పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి.కళ్యాణ్ కృష్ణ,మాజీ ఎంపీటీసీ శివలంక మారిణేశ్వరరావు,టిడిపి నాయకులు గంటా శ్రీను,తెలుగు యువత ఉపాధ్యక్షులు కశింకోట గోవిందరావు,జనసేన నాయకుడు గుడివాడ కృష్ణ,మహిళా నాయకులు కూనిశెట్టి భారతి,సోముల మంగ, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన నేల - అధిక దిగుబడి, అధిక ఆదాయం కోసం రసాయన ఎరువులు వినియోగం తగ్గించాలి....

**మండల వ్యవసాయ అధికారి జి. సుగుణ....**



**నాతవరం,పెన్ పవర్ (జూన్ 03):** ఆరోగ్యకరమైన నేల – అధిక దిగుబడి, అధిక ఆదాయం కోసం రసాయన ఎరువుల అధిక వినియోగాన్ని తగ్గించుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి సుగుణ తెలియజేశారు. బుధవారం మండల కేంద్రమైన నాతవరంలో ఖేత్ బచావో అభియాన్ – 2026 కార్యక్రమంలో భాగంగా నాతవరం గ్రామంలో వ్యవసాయ అధికారి తో పాటు ఆర్ఎస్కే సిబ్బంది ఇంటింటి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి జి సుగుణ మాట్లాడుతూ నేల పరీక్షలు ఆధారంగా ఎరువులు వినియోగించాలని, సేంద్రియ మరియు సహజ వ్యవసాయ పద్ధతులను ఉపయోగించాలని అన్నారు. అంతేకాకుండా నీటిని పొదుపుగా వినియోగించే పద్ధతులను అనుసరించాలని పచ్చి రొట్టె ఎరువులు, జీవ ఎరువులు ఉపయోగించాలని తెలియజేశారు.యూరియా అధిక వినియోగం తగ్గించి ప్రత్యామ్నాయంగా నానో యూరియా, నానో డీఏపీలను వినియోగించడం వల్ల రైతులకు వాటి వల్ల కలిగే ప్రయోజనాలను వివరించడం జరిగిందన్నారు. చివరిగా భూమిని కాపాడుదాం... భవిష్యత్తును నిర్మిద్దాం,భూమిని కాపాడుదాం – రైతును బలోపేతం చేద్దాం అనే నినాదాన్ని ఇంటింటా ప్రచారం చేశారు.

## అల్లూరి జిల్లా 11 గిరిజన మండలాలను జోన్-X లో యధాతథంగా కొనసాగించాలి

**నేషనల్ కమిషన్ చైర్మన్ అంతర్ సింగ్ ఆర్య దృష్టికిూXూజూూ వినతి**



**పాడేరు, పెన్ పవర్, జూన్ 3:** ఏజెన్సీ ప్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న జోనల్ వ్యవస్థ సమస్యల పరిష్కారానికి అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘంూXూజూూ అల్లూరి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.

సంఘం జిల్లా అధ్యక్షుడు మసాడా ఈశ్వరావు, ప్రధాన కార్యదర్శి ముఖి శేషాద్రి నేతృత్వంలోని బృందం నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ చైర్మన్ అంతర్ సింగ్ ఆర్యను ఈ రోజు విజయవాడలో కలిసి వినతిపత్రం అందించారు.

పాడేరు ఐటిడిఏ పరిధిలోని 11 గిరిజన మండలాలను ఎటువంటి మార్పులు లేకుండా జోన్–× లోనే యధాతథంగా కొనసాగించాలని కోరారు. నూతన జోనల్ గెజిట్ ప్రతిపాదనల వల్ల గిరిజన ప్రాంత అభ్యర్థులు, ఉద్యోగులకు అన్యాయం జరుగుతోందని, స్థానికత దెబ్బతింటోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

జోన్–× కొనసాగింపు: 11 గిరిజన మండలాలను జోన్–× నుంచి మార్చవద్దు.

5వ షెడ్యూల్ అమలు: గిరిజన ప్రాంత ప్రత్యేక పరిస్థితులు, 5వ షెడ్యూల్ నిబంధనలను పరిగణలోకి తీసుకోవాలి.

+ూ 03, హైడ్రో పవర్ సమస్యలు: జోనల్ సమస్యతో పాటు +ూ 03, హైడ్రో పవర్ ప్రాజెక్టులకు సంబంధించిన ఇతర గిరిజన సమస్యలను కూడా చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు.

గిరిజన ఉద్యోగులకు అనుకూలంగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని నేషనల్ కమిషన్ చైర్మన్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి జోన్ సెక్రటరీ సాగిన కోటిబాబు తదితరులు పాల్గొన్నారు.

# భానుడి భగభగలతో జనం విలవిల





- రోడ్లన్నీ నిర్మానుష్యం.
- ఉక్కపోత, వడగాడ్పుతో అవస్థలు.

**టెక్కలి, పెన్ పవర్ జూన్ 3 :** "రోహిణి కర్తి ల్లో రోల్లు బద్దలవుతాయనే" పెద్దల మాట నిజమే అని తెలుస్తోంది. రోహిణి కర్తె ప్రారంభం కావడంతో బుధవారం కోటబొమ్మాళిలో – 41 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఎండ తీవ్రత విపరీతంగా ఉండడంతో ప్రజలు విలవిల్లాడారు. భానుడు ఉగ్రరూపం దాల్చడంతో అధిక ఉష్ణోగ్రతతో ఇళ్ల నుంచి బయటలకు రాలేక, ఇంట్లో ఉండలేక ఎక్కపోతతో తీవ్ర అవస్థలు పడ్డారు. నిప్పులు కురిపించేలా ఎండ నెత్తిని మాడుస్తుంటే పాదచారులు రహదారులపై నడిచేందుకు నానా అవస్థలు పడ్డారు. తప్పని పరిస్థితుల్లో ఎండ నుంచి రక్షణగా మహిళలు చున్నీలు, గొడుగులు, పురుషులు రుమాల్లు, టోపీలు ధరించి రాకపోకలు సాగించారు. గురువారం ఉదయం 9 గంటల నుంచే ఎండ తీవ్రత పెరిగిపోయింది. మధ్యాహ్నం 41 డిగ్రీలు నమోదైయ్యింది. సాయింత్రం 6 గంటల వరకు 36 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదైంది. రాత్రి ఏడు గంట వరకూ వేడి గాలులు వీస్తూనే ఉన్నాయి. దీంతో ప్రజలు అల్లాడిపోయారు. వృద్ధులు, పిల్లలు నానా హైరానా పడ్డారు. రోహిణి కర్తె మొదట్లోనే ఇలా ఉంటే మిగిలిన రోజుల్లో ఇంకెలా ఉంటుందోనని ప్రజలు అందోళన చెందుతున్నారు. అలాగే జాతీయ రహదారి పై ప్రయాణించే చాలా మంది లారీల డ్రైవర్లు వడగాడ్పుకు భయపడి రోడ్డు పక్కన చెట్ల నీడన తమ వాహనాలను నిలిపివేశారు. సాయంత్రం వరకు వేచి ఉండి ఎండ తీవ్రత తగ్గాక తిరిగి బయలదేరారు. వేసవి తాపాన్ని తట్టుకోలేక జనం శీతల పానీయాలను సేవించేందుకు మక్కువ చూపడంతో శీతల పానీయాలు విక్రయించే దుకాణాలు కిటకిటలాడాయి.

## "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**వైసిపి టెక్కలి నియోజకవర్గ ఇంచార్జ్ పేరాడ తిలక్**





**టెక్కలి, పెన్ పవర్ జూన్ 3 :** టెక్కలి మండల కేంద్రంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన కార్యక్రమం పోస్టర్ ని వైసీపీ టెక్కలి నియోజకవర్గ ఇంచార్జ్ పేరాడ తిలక్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ జూన్ 4 నుంచి 12 వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం జరుగుతుందని అన్నారు. 4, 5 తేదీల్లో మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు..9 న టెక్కలి పార్టీ కార్యాలయంలో చంద్రబాబు వెన్నుపోటు పాలనపై రౌండ్ టేబుల్ సమావేశం ద్వారా చర్చ వేదిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 12 న నియోజకవర్గ కేంద్రం టెక్కలలో భారీ ర్యాలీ, నిరసన కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. వైయస్సార్సీపి పార్టీలో అన్ని హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు భాగస్వాములై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, గ్రామ కమిటీల సభ్యులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## "16 పంచాయతీల నిధుల లెక్కలు చెప్పాలి"



పంచాయతీ నిధుల లెక్కలు ప్రజల ముందుంచాలని వినతి

టిడిపి నేతల డిమాండ్

**గూడెం కొత్తవీధి, పెన్ పవర్,జూన్ 3:** కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాతే గూడెం కొత్తవీధి మండలంలోని 16 పంచాయతీల అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని, ఆయా నిధులను ఎక్కడ ఖర్చు చేశారో ప్రజలకు వెల్లడించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.సమాచార హక్కు చట్టం ప్రకారం 16 పంచాయతీల కార్యదర్శులు సంబంధిత పంచాయతీ కార్యాలయాల్లో అభివృద్ధి నిధుల ఖర్చుల వివరాలను ప్రజల ముందు ఉంచాలని కోరారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి విషయం తీసుకెళ్తామని హెచ్చరించారు.ఈ మేరకు మండల ఎంపీడీవో బీహెచ్‌వీ రమణబాబుకు టీడీపీ మండల అధ్యక్షుడు పొత్తూరు కొండలరావు, ప్రధాన కార్యదర్శి పసుపులేటి నాగమణి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కొర్ర బలరాం, పీఏసీఎస్ చైర్మన్ మొట్టడం నూకరాజు, టీడీపీ యువత అధ్యక్షుడు ముర్ల కోటేశ్వరరావు, మాజీ కార్యదర్శి ముక్కలి మహేష్, క్లస్టర్ వడేలు పాండురాజు, నాయకులు సాగిన భీమేశ్వర్ పడాల్, మామిడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## టెక్కలి గ్రంథాలయంలో విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు

**టెక్కలి, పెన్ పవర్ జూన్ 3 :** టెక్కలి మండల కేంద్రం లోని శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరం కార్యక్రమంలో భాగంగా బుధవారం గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ డెంటల్ కేర్ వారి ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. డా. కాళీ వరప్రసాద్ , డా. రోకల్ల వినీషా, డా. సుస్మిత లు 50 మంది పిల్లలకు ఉచిత దంత పరీక్షలు చేసారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లడుతూ రోజుకి రెండు సార్లు బ్రష్ చేసుకోవాలని సూచించారు. దంతాలు ఎలా రక్షించుకోవాలో వైద్యులు విద్యార్థులకు వివరించారు. అలాగే విద్యార్థులకు టూత్ పేస్టులు, బిస్కెట్లు, ఫ్రూట్ సలాడ్ లు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి బి. రూపవతి, అంగన్‌వాడి టీచర్ టి. త్రివేణి ,విద్యారిణి విద్యార్దులు, పాఠకులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పై జే సీ తిరుమణి శ్రీ పూజ కు వినతి పత్రం అందించిన పీసా కమిటీ సభ్యులు



**హుకుంపేట పెన్ పవర్ జూన్ 3:**అల్లూరి జిల్లా, హుకుంపేట మండల కేంద్రం లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిస్కార వేదిక (పీజీ ఆర్ ఎస్) లో అల్లూరి జిల్లా జే సీ తిరుమాని శ్రీ పూజ కు మండలం లో నెలకొన్న ప్రజా సమస్యలపై హుకుంపేట మండల కమిటీ సభ్యులు వినతిపత్రం అందించారు వినతి పత్రానికి స్పందించిన జే సీ శ్రీ పూజ కు హుకుంపేట మండలంలో పీసా కమిటీ కార్యాలయం మంజూరు చేయుట గురించి అలాగే గిరిజన నేత్రులు అక్రమాల కట్టడాలను తొలగించాలని 33 పంచాయతీలలో పేసా ఉపాధ్యక్షులు కార్యదర్శిలకు తెలియకుండా అధికారులు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారు వీటిని నివారించుట గురించి పీసా కమిటీ కి ప్రభుత్వం నుండి నిధులు కేటాయించాలి అలాగే వీసా కమిటీ వాళ్లకు నెలసరి జీతభత్యాలు చెల్లించాలి ఆదివాసి ప్రాంతంలో ఒకటి 1/ 70 చట్టం పటిష్టంగా అమలు చేయాలి అలాగే 5 షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న గిరిజనులకు గిరిజన ప్రాంతంలో ప్రత్యేక స్పెషల్ డిఎస్ నిర్వహించాలి అని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో పేసా మండల అధ్యక్షులు చప్పలి శంకర్రావు ప్రధాన కార్యదర్శి జన్మి వెంకటరమణ పేసా జనరల్ సెక్రెటరీజయరాంకుమార్,వంతల.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## నూజివీడు ట్రిపుల్ ఐటీలో పాడేరు శ్రీ మోదమాంబ హై స్కూల్ విద్యార్థి ఎంపిక



**పాడేరు, పెన్ పవర్, జూన్ 3:**అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులోని శ్రీ మోదమాంబ హై స్కూల్ విద్యార్థి చిట్టపులి మోహిత్ సాయి నూజివీడు ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ట్రిపుల్ ఐటీలో ప్రవేశానికి అర్హత సాధించాడు.

పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి ఈ ఘనత సాధించిన మోహిత్ సాయిని పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ అభినందించారు. గిరిజన ప్రాంతంలోని విద్యార్థి ఇలాంటి జాతీయ స్థాయి విద్యాసంస్థలో సీటు సాధించడం పాఠశాలకు, జిల్లాకు గర్వకారణమని ఉపాధ్యాయులు తెలిపారు.

కష్టపడి చదివితే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని మోహిత్ సాయి సహ విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## గ్రంథాలయంలో విద్యార్థులకు పోటీలు



**టెక్కలి, పెన్ పవర్ జూన్ 3 :** నందిగాం మండల కేంద్రం లోని శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా బుధవారం విద్యార్థిని విద్యార్థులకు సైన్స్ ఎక్స్పో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు సీనియర్స్ జూనియర్స్ విభాగాలుగా విద్యార్థులను విభజించి నిర్వహించామని గ్రంథాలయ అధికారి ఎస్. ఉదయ్ కిరణ్ తెలిపారు.

ఈ పోటీల్లో 24 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో బి. మోహన్ రావు ఉన్నారు.

# అపరిశుభ్ర నీటి ట్యాంక్ ను శుభ్రపరచిన సిబ్బంది

**సమస్యను గుర్తించి మంచినీటిని అవసరాలు తీర్చిన ఎమ్మెల్యే వెలగపూడి**



**విశాఖ తూర్పు,పెన్ పవర్,జూన్ 3:** జీవీఎంసీ 13వ వార్డు జే ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ గృహ నిర్వాసితులకు మంచినీటిని అందించాలని ఎప్పటినుండో నీటి అవసరాల కోసం ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ అపరిశుభ్ర వాతావరణంలో మురికి పట్టి ఉండడంతో ఆ నీటిని వాడిన ప్రజలు దురదలతో ఇబ్బంది పడుతున్నామన కానీవాసుల సమస్య వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు. సమస్యను శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు కు తెలియజేశారు.వెంటనే స్పందించిన ఆయన వాటర్ వర్క్స్ ఏ ఈ కి సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.బుధవారం సిబ్బంది మట్టి బురదతో ఉన్న ట్యాంకును శుభ్రపరిచారు.

ప్రతిరోజు వాటర్ ట్యాంక్ రెండు మోటార్ల ద్వారా నీటిని నింపి ప్రజల నీటి అవసరాలను తీర్చారు.

వేసవి దృష్ట్యా బోరుబావులు ద్వారా నీరు సరిగా రాక వాటర్ సరిపోవట్లేదని, మంచినీటిని ట్యాంకులు ద్వారా తీసుకొని వచ్చి ప్రజల మంచినీటి అవసరాలు చేయడం జరిగిందని వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు తెలిపారు. సమస్య పరిష్కరించినందుకు ప్రజలువారికి ధన్యవాదాలు తెలియజేశారు.వాటర్ సప్లై ఏ.ఈ కనకరాజు,వాటర్ వర్క్స్ ఇన్స్పెక్టర్ శేఖర్,సిబ్బంది టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## కార్మికులుల బకాయి వేతనాలు చెల్లించండి -సిఐటియు.



**అరకులోయ పెన్ పవర్ 3:**అరకులోయ మండలం పేదలభుడు గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికుల బకాయి పడ్డ మూడు నెలల వేతనం తక్షణం చెల్లించాలని సిఐటియు డిమాండ్ చేస్తుంది. ఈ మేరకు బుధవారం గిరిజన సంఘం కార్యాలయంలో కార్మికులతో సమావేశం జరిగింది. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పారిశుద్ధ పనులు మానవత్వంతో చూడాలని ప్రతినెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించే విధంగా ఉన్నత అధికారులు చొరవ తీసుకోవాలని అన్నారు. యుద్ధం కారణంగా ధరలు విపరీతంగా పెరిగిపోయని దీంతో వేతనాలు నెల నెల రాకపోవడంతో కార్మికులు ఆర్థికంగా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు తక్షణం వేతనాలు చెల్లించాలని లేకుంటే ఆందోళనకు సిద్ధమవుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో అర్జున్, రాజు తదితరులు పాల్గొన్నారు..

## వెన్నుపోటు రాజకీయాలకు చంద్రబాబు కేరాఫ్ వాసుపల్లి గణేష్ కుమార్




**విశాఖ, దక్షిణం పెన్ పవర్, జూన్ 03 :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసు పల్లి గణేష్ కుమార్ విమర్శించారు. బుధవారం అశీల్‌మెట్టలోని పార్టీ కార్యాలయంలో "వెన్నుపో టుకు రెండేళ్లు" పేరిట పార్టీ రూపొందించిన పోస్టర్‌ను క్రిస్టియన్ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జాన్ వెస్లీ, ఉత్తరాంధ్ర జిల్లాల ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నా జానకీరామ్ తదితరులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ, ఎన్నికల ముందు సూపర్ సిక్స్ సహా అనేక హామీలను ఇచ్చిన చంద్రబాబు, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలు లో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, 50 ఏళ్లకే పింఛన్ వంటి హామీలు అమలు కాక ప్రజలు నిరాశ చెం దుతున్నారని అన్నారు.విద్యా, వైద్య రంగాలను కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శిం చిన ఆయన, ప్రభుత్వ పాఠశాలల నుంచి లక్షలాది మంది విద్యార్థులు దూరమయ్యారని పేర్కొన్నారు. వైద్య వ్యవస్థ బలోపేతానికి గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వేలాది పోస్టులు భర్తీ చేసిందని, ప్రస్తుతం ప్రభుత్వం మాత్రం తక్కువ సంఖ్యలో ఉద్యోగాలను భర్తీ చేసి గొప్పలు చెప్పుకుంటోందని అన్నారు.భోగాపురం విమా నాశ్రయం అభివృద్ధిని స్వాగతిస్తున్నామని, అ యితే విశాఖపట్నం విమానాశ్రయాన్ని కొనసాగి స్తూ రెండు విమానాశ్రయాలను సమాంతరంగా నిర్వహించాలని ఆయన సూచించారు. రాష్ట్రం లో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైఎస్సార్‌సీపీకి ప్రజలు మద్దతు ఇచ్చి మళ్లీ అధికారంలోకి తీసుకొస్తారని వాసుపల్లి గణేష్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బిపిన్ జైన్, నీలపు సర్వేశ్వరరెడ్డి, పీతల వాసు, దొడ్డి బాపూ ఆనంద్, పిన్నింట్ల రాజారెడ్డి, మహమ్మద్ షకీల్, గురజారపు రవి, భీశెట్టి ప్రసాద్, షరీఫ్, డేవిడ్ రాజు, అభిరెడ్డి ఆది విష్ణు రెడ్డి, పద్మనా భం అమ్మాజీ, లండ రమణ, దస్మంతుల చిన్ని, షబీర్ బేగం, సనపల రవీంద్ర తదితర నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వజ్రప్రహార్ లో భాగంగా గబ్బాడలో కార్డన్ అండ్ సెర్చ్






**నర్సీపట్నం, పెన్ పవర్ (జూన్ 3) :**ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నర్సీపట్నం డి.ఎస్.పి పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసులు గబ్బాడలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా నిర్వహిస్తున్న ఆపరేషన్ వజ్రప్రహార్ లో భాగంగా సుమారు వందమంది పోలీసులతో గబ్బాడ గ్రామంలో అణువణువు శోధించారు. మాదకద్రవ్యాల వినియోగం జరుగుతున్నట్లు అనుమానం ఉన్న ప్రాంతాలు, అద్దె ఇల్లు, ఖాళీభవనాలు, బస్సు స్టాప్లు, పాడుబడిన ఇళ్ళు క్షుణ్ణంగా పరిశీలించారు. గంజాయి మరియు నార్కోటిక్ కేసులలో ఉన్న ముద్దాయిల ఇల్లు తనిఖీ చేశారు. ప్రతి గడపకు వెళ్లి ప్రజల వివరాలు, వాహనాల వివరాలు సేకరించారు. అనుమానస్పద వ్యక్తుల గురించి ఆరా తీశారు. మొత్తం 200 ఇళ్లల్లో తనిఖీలు చేసి 250 మందిని విచారించి, 100 వాహనాల రికార్డులు పరిశీలించారు. ఆ గ్రామంలో గల నలుగురు గంజాయి స్మగ్లర్ల ఇళ్లను సోదా చేశారు. రికార్డులు సరిగా లేని 21 ద్విచక్ర వాహనాలను, రెండు కార్లను స్వాధీనపరుచుకున్నారు. సస్పెక్ట్ షీట్లు ఉన్న వ్యక్తులను పిలిపించి అక్కడే కౌన్సిలింగ్ ఇచ్చి, సత్ప్రవర్తనతో మెలగాలని డి.ఎస్.పి సూచించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సామాజిక మరియు చట్టపరమైన దుష్పరిణామాలపై అవగాహన కలిగించారు. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, దీనివల్ల వారి భవిష్యత్తు నాశనం కావడమే కాకుండా, కుటుంబ వ్యవస్థ పై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 మరియు 100 కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని తయారు చేసుకోవడానికి ప్రజల భాగస్వామ్యం తప్పనిసరని పోలీసు అధికారులు సూచించారు. పోలీస్ అధికారులు ప్రజలతో కలిసి, ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్డెన్ అండ్ సెర్చ్ లో నర్సీపట్నం రూరల్ సిఐ రేవతమ్మ, ఎస్సైలు రాజారావు, తారకేశ్వరరావు, రామారావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## హుకుంపేట మండలంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మండల గ్రీవెన్స్) నిర్వహణ



- ప్రజల వద్దకే పీజిఆర్ఎస్ 160 అర్జీలు
- జిల్లా కలెక్టర్ నిషాంతి. టి

**హుకుంపేట, పెన్ పవర్ జూన్ :03,** అల్లూరి సీత రామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండల కేద్రం లో

ప్రజల సమస్యలను వారి వద్దకే వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని, త్వరితగతిన పరిష్కరించాలనే లక్ష్యంతో హుకుంపేట మండల కేంద్రంలో ప్రత్యేక 'ప్రజా పరిష్కార వేదిక' (మండల గ్రీవెన్స్) కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెకర్ నిషాంతి. టి ,జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ వారు స్వయంగా పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ?ఈ సందర్భంగా అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనలు, సీసీఎల్ఏ ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలోనూ, ప్రతి వారం ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని ఈ మండల గ్రీవెన్స్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత వారం అనంతగిరిలో నిర్వహించగా, ఈ వారం హుకుంపేట మండలంలో దీనిని చేపట్టారు అని ఆమె తెలిపారు మండల పరిధిలోని చుట్టుపక్కల గ్రామాల నుండి ?అత్యధికంగా ప్రజలు పాల్గొని వారి సమస్యలను అర్జీ రూపేనా తయారు చేసుకుని వచ్చి అర్జీలు కలెక్టర్ ఇచ్చి వారి సమస్యలను తెలిపారు.

సుమారు 6 గంటల పాటు నిరంతరాయంగా సాగిన ఈ గ్రీవెన్స్ కార్యక్రమంలో హుకుంపేట మండలం నుండి రికార్డు స్థాయిలో దాదాపు 160 అర్జీలు వచ్చాయని . ప్రజలకు పాలనను మరింత దగ్గర చేయడం వల్లే ఇంత పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారని కలెక్టర్ తెలిపారు.

మండలం నలుమూలల నుండి వచ్చి ప్రజలు వారి సమస్యలను తెలుపుతూ, అలాగే గుత్తం తీగల వలస పంచాయతి నుండి వచ్చిన ప్రజలు రోడ్లు వేసి డోలిమోత నివారించాలని కోరారు. జిల్లా లో ప్రాథమిక వసతులకు ప్రాధాన్యం అలాగే ప్రజల నుండి ప్రధానంగా వచ్చిన సమస్యలలో ,రోడ్లు, తాగునీరు మరియు విద్యుత్ సమస్యలపై ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయి.

రోడ్ల నిర్మాణానికి ప్రణాళికలు, పివిటిజి గ్రామాలు 100 కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించామన్నారు . ఇప్పటికే మంజూరై, ప్రారంభ దశలో కొన్ని పనులు, పెండింగ్‌లో ఉన్న కొన్ని పనులను వారం రోజుల్లోగా పూర్తి చేయాలన్నారు. సుమారు రూ. 400 కోట్ల విలువైన రహదారి పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని, ప్రాధాన్యత క్రమంలో నిధుల కేటాయింపు జరుగుతుందని స్పష్టం చేశారు. ?తాగునీటి సమస్యల తక్షణ పరిష్కారం, ఆర్డబ్ల్యూఎస్ శాఖ సమగ్ర ప్రణాళికతో సిద్ధంగా ఉందని, ఏ గ్రామంలోనైనా తాగునీటి సమస్య ఉంటే ఎంపీడీఓ, జడ్పీ సీఈఓలతో మాట్లాడి మండల నిధులు లేదా 'జల్ జీవన్ మిషన్' ద్వారా తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకున్నామన్నారు.

?రెవెన్యూ, సివిల్ వివాదాలు, రెవెన్యూ పరంగా వచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎంఆర్ఓ తహశీల్దార్ కు ఆదేశాలు జారీ చేశారు. సివిల్ కోర్టు పరిధిలో ఉన్న భూ వివాదాలపై స్పష్టమైన నివేదికలు ఇవ్వాలని, అవసరమైన చోట పోలీసు శాఖ సహకారం తీసుకోవాలని సూచించారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పన్నారు. ఈ రోజు నిర్వహించిన అత్యంత కీలకమైన ప్రత్యేక ప్రజా పరిష్కార వేదికకు ముందస్తు అనుమతి లేకుండా గైర్హాజరైన 4 నుండి 5 గురు అధికారులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విధులకు హాజరుకాని అధికారులకు తక్షణమే 'షోకాజ్ నోటీసులు' జారీ చేసి, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాలు , వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ?సమాచార మరియు పౌర సంబంధాల శాఖ, అల్లూరి జిల్లా పాడేరు. తదితర అధికారులు ప్రజలు పెద్దేత్తున పలుగున్నారు

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో నేడు వైసీపీ నిరసన



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్ 3:** కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమై ప్రజలను మోసం చేసిందని ఆరోపిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు కంకిపాటి గిరి ప్రసాద్ తెలిపారు.పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు, పాడేరు ఎమ్మెల్యే మరియు అల్లూరి జిల్లా పార్టీ అధ్యక్షుడు మత్స్యరాస విశ్వేశ్వర రాజు సూచనల మేరకు గురువారం ఉదయం 11 గంటలకు జీకే వీధి మండల కేంద్రంలో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి మండలంలోని ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ ఏజెంట్లు, మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, వైసీపీ అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మంచం పట్టిన రిటైర్డ్ వృద్ధ ఉద్యోగికి ఇంటి వద్దకే పెన్షన్

**టెక్కలి, పెన్ పవర్ జూన్ 3 :** టెక్కలి డివిజన్ కేంద్రం లోని టెక్కలి పెన్షనర్ల సంక్షేమ సంఘం అభ్యర్థన మేరకు మంచం పట్టిన వృద్ధురాలైన రిటైర్డ్ మహిళా ఉద్యోగికి స్టేట్ బ్యాంకు అధికారులు ఇంటి వద్దకే పెన్షన్ అందించారని సంఘ అధ్యక్షులు రామచంద్ర రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెక్కలి మండలం చిన్న నారాయణపురం గ్రామానికి చెందిన ఇప్పిలి జగదీష్ తల్లి చెంచమ్మ వృద్ధాప్య కారణంగా బ్యాంకుకు వెళ్లి పెన్షన్ తీసుకునే అవకాశం లేకుండా పోయింది. పెన్షన్ తీసుకున్న వ్యక్తి గతంగా బ్యాంకుకు వస్తే తప్ప పెన్షన్ ఇచ్చే అవకాశం బ్యాంకుకు లేదని టెక్కలి బ్యాంక్ అధికారులు చెప్పారు. దీంతో వృద్ధురాలు పెన్షన్ సమస్యను ఎస్బిఐ చీఫ్ మేనేజర్ కి వాట్సాప్ లో విజ్ఞప్తి చేశామని రామచంద్ర రావు తెలిపారు. వృద్ధాప్యంలో ఇబ్బంది పడకుండా ఈ నెల పెన్షన్ మొత్తాన్ని చెల్లించాలని టెక్కలి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ స్పందించి ఆదేశాలు జారీ చేశారు. చీఫ్ మేనేజర్ ఆదేశాలతో బ్యాంక్ అధికారి స్వయంగా చెంచమ్మ నివాసానికి వెళ్లి పెన్షన్ నగదును అందజేశారు. ఈ మానవీయ కార్యక్రమానికి సహకరించిన టెక్కలి ఎస్.బి.ఐ చీఫ్ మేనేజర్ కి ,బ్యాంక్ సిబ్బందికి టెక్కలి పెన్షనర్ల సంక్షేమ సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## చేసిన సేవలే గుర్తింపునిస్తాయి.




**టెక్కలి, పెన్ పవర్ జూన్ 3 :** పదవీ కాలంలో తాము చేసిన సేవలే గుర్తింపునిస్తాయని ఆరోగ్య శాఖ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ పుష్పలత అన్నారు. నందిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అఫ్తాలమిక్ అధికారిగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన రంగారావుకు బుధవారం నందిగాం లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## శృంగవరం పంచాయతీకి జాతీయ ఉత్తమ అవార్డు.....

- అవార్డు అందజేసిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్....




**నాతవరం,పెన్ పవర్ (జూన్ 03)** మండలంలో గల శృంగవరం గ్రామపంచాయతీకి జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డు లభించడం ప్రాంతానికి గర్వకారణంగా మారింది.గుడ్ గవర్నెన్స్ విభాగంలో శృంగవరం పంచాయతీ ఎంపిక కావడంతో రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు దక్కింది.ఈ మేరకు బుధవారం జాతీయ పంచాయతీరాజ్ అవార్డ్స్ -2026 లో భాగంగా న్యూఢిల్లీలో కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ చేతుల మీదుగా రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కాంతిలాల్ దండే,అనకాపల్లి జిల్లా పంచాయతీ అధికారి ఇ.సందీప్, శృంగవరం పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ వి.శ్రీనివాసరావు అవార్డును అందుకున్నారు.గ్రామ పాలనలో పారదర్శకత, పారిశుధ్యం,ప్రజా సేవలు,అభివృద్ధి కార్యక్రమాల అమలులో చూపిన ప్రతిభకు గాను ఈ అవార్డు లభించినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ స్థాయిలో సమర్థవంతమైన పాలన, ప్రజల భాగస్వామ్యంతో చేపట్టిన అభివఅద్ధి కార్యక్రమాలు శృంగవరం పంచాయతీకి ఈ గుర్తింపును తీసుకువచ్చాయని పేర్కొన్నారు. గ్రామ పరిశుభ్రత, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారంలో పంచాయతీ సిబ్బంది కృషి అభినందనీయమని తెలిపారు. అవార్డు అందుకోవడం పట్ల మండల అధికారులు,ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## మెగా డీఎస్సీ పై వైఎస్సార్సీపీ అసత్య ప్రచారం మానుకోవాలి మొల్లి పెంటిరాజు



**గాజువాక పెన్ పవర్, జూన్ 03ం::**డీఎస్సీ నియామకాల విషయంలో వైఎస్సార్సీపీ నాయకులు చేస్తున్న నిరాధార ఆరోపణలు, తప్పుడు ప్రచారాన్ని టిడిపి శ్రేణులు తీవ్రంగా ఖండించారు. గత ఐదేళ్ల పాలనలో నిరుద్యోగ యువతను పూర్తిగా నిరాశపరిచి, మోసం చేసిన వైఎస్సార్సీపీ, ఇప్పుడు డి.ఎస్.సి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో వైఫల్యం చెందిన వారు నేడు యువత పట్ల ప్రేమ చూపుతున్నట్లు నటించడం ప్రజలను మోసం చేసే ప్రయత్నమే. ప్రస్తుతం ప్రభుత్వం పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా డి.ఎస్.సి ప్రక్రియను ముందుకు తీసుకెళ్తోంది. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదు. రాజకీయ లబ్ధి కోసం నిరుద్యోగ యువత భావోద్వేగాలతో ఆటలాడడం వైఎస్సార్సీపీ మానుకోవాలి. వాస్తవాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు ఎంత చేసినా నిజాలు ప్రజల ముందుకు వస్తాయి అని డి.ఎస్.సి అభ్యర్థుల సంక్షేమం, ఉపాధి అవకాశాల కల్పన విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి స్పష్టం చేస్తున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రతన్ కాంత్, గాజువాక నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు మానపురం గణపతి, ప్రధాన కార్యదర్శి వియ్యపు నరేష్, వైస్ ప్రెసిడెంట్ లోకేష్, సాయి వర్మ, అధికార ప్రతినిధి అప్పల రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ అప్పల రాజు, టిఎన్ఎస్ఎఫ్ సభ్యుడు బోండా రవి,ఊరుకుటి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి దిశగా భీమిలి

- భీమిలి జోన్‌లో బ్రిడ్జి, మార్కెట్, రోడ్లు, పార్కుల నిర్మాణానికి శంకుస్థాపన
- భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



**భీమిలి, పెన్ పవర్, జూన్ 03 :** భీమిలి జోన్ పరిధిలోని నాలుగు వార్డుల్లో రూ.6.20 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధవారం శంకుస్థాపన చేశారు. స్థానిక ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయా లు కల్పించడమే లక్ష్యంగా ఈ పనులను చేపడు తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, 2వ వార్డు పరిధిలోని సంగివలస--పాంద్రంగి మధ్య శిథిలావస్థకు చేరి న కాజ్‌వే స్థానంలో రూ.1.43 కోట్లతో మైనర్ బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించా రు. అలాగే 3వ వార్డులోని గంట స్తంభాన్ని రూ. 50 లక్షలతో ఆధునిక నమూనాలో పునరుద్ధరి స్తున్నట్లు చెప్పారు.ఆదర్శనగర్‌లో రూ.47 లక్షలతో చేపల మార్కెట్ నిర్మాణంతో పాటు పలు ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, కల్వ ర్టులు, పార్కుల అభివృద్ధి పనులు చేపడు తున్నామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత భీమిలి నియోజకవర్గంలో అభివృద్ధి వేగం పెరిగిందని, జీవీఎంసీ పరిధిలోని తొమ్మిది వార్డుల్లో ఇప్పటికే రూ.200 కోట్ల విలువైన అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు తెలిపారు.భోగాపురం అంత ర్జాతీయ విమానాశ్రయం ప్రారంభమైన అనం తరం భీమిలి ప్రాంత అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని గంటా శ్రీనివాసరావు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ఎం. విజ య్ కుమార్, ఈఈ వాసు, డీఈ సురేష్‌తో పాటు కూటమి నాయకులు గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర, గాడు చిన్ని కుమారి లక్ష్మి, శాఖారి శ్రీనివాస్, చురకల రమణ, జీరు సత్యం, కంటుభుక్త రామానాయుడు, కనకల అప్పలనా యుడు, పాసి నర్సింగరావు, గరికిన ఎల్లాజీ కింగ్, పరిమి భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# "వెన్నుపోటుకు రెండేళ్లు"

### కూటమి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం చిన్న శ్రీను




**బిమిలి, పెన్ పవర్, జూన్ 03 :**భీమిలి నియోజకవర్గం ఆనందపురం పార్టీ కార్యాలయంలో బుధవారం "వెన్నుపోటుకు రెండేళ్లు" పోస్టర్, బుక్‌లెట్ ఆవిష్కరణ కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయ నగరం జిల్లా జడ్పీ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను మరియు సిరమ్మ పార్టీ నాయకులు, కార్యకర్త లతో సమావేశమై రానున్న నిరసన కార్యక్రమా లపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా చిన్న శ్రీను మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. గత రెండేళ్లుగా ప్రజల ఆశలను వమ్ము చేస్తూ, సంక్షేమాన్ని బలహీనపరుస్తూ, ప్రజా సమస్యలను విస్మరించిన పాలన కొనసా గుతోందన్నారు.ప్రభుత్వ వైఫల్యాలు, అమలు కాని హామీలు, సంక్షేమ పథకాల కోతలు, నిరు ద్యోగ యువత ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజలకు వివరించేందుకు రాష్ట్రవ్యాప్తంగా "వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమాన్ని చేపట్టి నట్లు తెలిపారు. పోస్టర్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి బుక్‌లెట్‌ను డౌన్‌లోడ్ చేసుకుని అందులోని అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

జూన్ 4న మండల కేంద్రాల్లో నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయా లని పిలుపునిచ్చిన ఆయన, భీమిలి మండలం తగరపువలసలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే నిరసన కార్యక్రమంలో తాను పాల్గొంటానని వెల్లడించారు.అన్ని మండలాలు, గ్రామాలు, వార్డుల్లో పార్టీ శ్రేణులు సమన్వయం తో పనిచేసి నిరసన కార్యక్రమాలను విజయ వంతం చేయాలని కోరారు. వార్డు అధ్యక్షులు, గ్రామ కమిటీ సభ్యులు, సచివాలయ అధ్యక్షు లు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, మాజీ ప్రజాప్రతిని ధులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ప్రజల తరపున ప్రశ్నించే బాధ్యతాయుత ప్రతిపక్షంగా వైఎస్సార్సీపీ పనిచేస్తోందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని చిన్న శ్రీను స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతిని ధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చింతపల్లిలో ఉరుములు మెరుపులతో భారీ వాన భీభత్సం.

- ఉరుములకు భయపడిన మండల వాసులు.



**చింతపల్లి పెన్ పవర్ జూలై 3.** అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లిలో బుధవారం ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసింది. ఉదయం నుండి ఎండ తీవ్రత అధికంగా ఉన్నప్పటికీ మధ్యాహ్నం సుమారు రెండు గంటల ప్రాంతం నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఉరుముల శబ్దాలకు మండల వాసులు భయభ్రాంతులకు గురి అయ్యారు. మండలంలోని చింతపల్లి, రింతాడ,అంతర్ల పెంటపాడు, దొడ్డికొండ, చౌడుపల్లి ప్రాంతాలలో వాన బీభత్సం సృష్టించింది. భారీగా కురిసిన వర్షానికి రోడ్డుకు ఇరువైపులా ఉన్న డ్రైనేజీల పైనుండి వర్షపు నీరు ప్రవహించడంతో కాలువలను తలపించింది. పాదచారులు వాహనదారులు అసౌకర్యానికి గురయ్యారు. బుధవారం వారపు సంత కావడంతో సంతకు వచ్చిన వ్యాపారులు, గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గత వారం రోజులుగా ఎండ తీవ్రతకు ఉక్కపోతతో అల్లాడుతున్న మండల వాసులకు బుధవారం కురిసిన వర్షం వల్ల ఉక్కపోత నుండి ఉపశమనం కలిగింది. ఎండ తీవ్రతతో వేడెక్కిన చింతపల్లి మండల కేంద్రం బుధవారం కురిసిన వర్షంతో ఒక్కసారిగా చల్లబడింది.

## అభివృద్ధి పేరుతో పర్యావరణాన్ని ధ్వంసం చేయొద్దు




- డేటా సెంటర్ కేటాయించిన అనుమతులు రద్దు చేయాలి
- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కొత్తపల్లి లోకనాథం

**విశాఖ తూర్పు,పెన్ పవర్,జూన్ 3:** ఆరిలోవ గూగుల్ డేటా సెంటర్ కేటాయించిన భూముల్లో సిపిఎం బృందం పర్యటన పర్యావరణ పరిరక్షణ కోసం ప్రపంచ దేశాలన్నీ ఆందోళన వ్యక్తం చేస్తుంటే, ఇక్కడి కూటమి ప్రభుత్వం మాత్రం ప్రజల ఆరోగ్యం, పర్యావరణాన్ని ఫణంగా పెట్టి నగరం నడిబొడ్డున 'గూగుల్ అదానీ డేటా సెంటర్' ఏర్పాటుకు సిద్ధపడటం పచ్చి దుర్మార్గమని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కొత్తపల్లి లోకనాథం తీవ్రంగా ఖండించింది.

విశాఖపట్నం ముడసర్లో రిజర్వాయర్ ఎదురుగా ఉన్న కొండపై అదానీ గూగుల్ డేటా సెంటర్ కు కేటాయించిన భూములను సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం నాయకత్వంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, జివిఎంసి మాజీ ఫ్లోర్ లీడర్ బి.గంగారావులతో కలిసి బృందం పర్యటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవస్థానం భూములను పరిరక్షించాల్సిన రాష్ట్ర ప్రభుత్వమే, సుప్రీంకోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ 160 ఎకరాల దేవస్థానం భూములను అదానీ సంస్థకు నిబంధనలకు విరుద్ధంగా కేటాయింపు చేపట్టిందని ధ్వజమెత్తారు. దానితో పాటు జివిఎంసికి చెందిన 13 ఎకరాల భూమిని కౌన్సిల్ ఆమోదం లేకుండానే ఎలా కట్టబెట్టారని ప్రశ్నించారు.

డేటా సెంటర్ ఏర్పాటు చేయబోయే ప్రాంతానికి సమీపంలోనే ముడసర్లోవ పార్క్ మరియు రిజర్వాయర్ ఉన్నాయి. ఈ ప్రాజెక్ట్ వల్ల క్యాచ్మెంట్ ఏరియా పూర్తిగా దెబ్బతిని నీటి లభ్యత తగ్గిపోతుందన్నారు. ఒక్క ఆరిలోవ ప్రాంతంలో లక్ష కుటుంబాలకు ముడసర్లోవ రిజర్వాయర్ నుండే నీరు అందుతోందని గుర్తుచేసారు. ఈ డేటా సెంటర్ వచ్చినట్టైతే లక్ష కుటుంబాలకు నీటి సరఫరా సంగతేమిటని ప్రశ్నించారు. ఈ ప్రాంత ప్రజానీకానికి ప్రతిరోజూ కనీసం అరగంట కూడా నీరు అందించలేని ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.మరోవైపు జీవరాశులకు,ప్రజా ఆరోగ్యానికి ప్రమాదం తీవ్ర ప్రమాదం ఏర్పడుతోందన్నారు. కైలాసగిరి, జూ పార్క్ కంబాలకొండ లాంటివి నేడు పర్యావరణ,పర్యాటక ప్రాంతాలు,ఈ ప్రాజెక్ట్ వల్ల వన్యప్రాణులు తీవ్రంగా దెబ్బతింటాయి.అలాగే పక్కనే ఉన్న సెంట్రల్ జైలులోని 1600 మంది ఖైదీలు,సమీప పాఠశాలల విద్యార్థుల ఆరోగ్యంపై ఈ రేడియేషన్ మరియు వేడి తీవ్ర ప్రభావం చూపుతాయి.ఇప్పటికే ఢిల్లీ తర్వాత విశాఖపట్నంలో ఉష్ణోగ్రతలు, కాలుష్యం విపరీతంగా పెరిగి రెడ్ జోన్లో ఉందన్నారు. ఈ డేటా సెంటర్ నడపడానికి గంటకు 1 గిగావాట్ (1000 మెగావాట్లు) విద్యుత్ అవసరమవుతుంది. ఈ విద్యుత్ వినియోగం వల్ల ఉష్ణోగ్రత మరో 2 నుండి 3 డిగ్రీలు పెరిగి, మనుషులు నివసించలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. పర్యావరణాన్ని, జలవనరులను, ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే డేటా సెంటర్ల ఏర్పాటుపై రాష్ట్ర కూటమి ప్రభుత్వం పునరాలోచన చేయాలని డిమాండ్ చేసారు.


సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ డేటా సెంటర్ కోసం 2014లోనే చంద్రబాబు ప్రభుత్వం మధురవాడ హిల్ 3 లో 400 ఎకరాలు అదానికి కేటాయించింది. ఆ నాడు 40,000 ఉద్యోగాలు వస్తాయని చెప్పి చెప్పారు. 2024లో ఉన్నాం. 12 సంవత్సరాలు అయింది. ఒక్క ఉద్యోగం రాలేదు. 400 ఎకరాల భూమి అదాని చేతిలో ఉంది. ఎటువంటి అభివృద్ధి లేదు. ఇప్పుడు గూగుల్ వెనక అదానిని పెట్టి ఈ భూమిని కూడా అదానికి కట్టబెట్టే కార్యక్రమం చేస్తున్నారు. పర్యావరణ ధ్వంసం అయితే విశాఖపట్నం ప్రజలకి ఇక్కడ రక్షణ లేకుండా పోతుందని అన్నారు. అభివృద్ధి పేరుతో ప్రజలకు నష్టం కలిగేవిధంగా, పర్యావరణాన్ని ధ్వంసం చేసే విధంగా టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వం ముందుకు వెళితే ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తోందన్ని హెచ్చరించారు.

మాజీ ఫ్లోర్ లీడర్ బి.గంగారావు మాట్లాడుతూ పంచగ్రామాల్లోనూ, 275 సర్వే నెంబరులో నివశిస్తున్న పేదల ఇళ్ళకు పట్టాలు ఇవ్వడానికి, ఇళ్ళ రిపేర్లు చేసుకోవడానికి అనుమతులు ఇవ్వాలని గత 40ఏళ్ళుగా పోరాడుతుంటే ఇదే చంద్రబాబునాయుడు ప్రభుత్వం అది దేవస్థానం భూమి ఇవ్వడం కుదరదన్నారు. ఇళ్ళ రిపేర్లు చేసుకుంటే దేవస్థానం, జివిఎంసి అధికారులు దాడులు చేస్తున్న పరిస్థితి. మరి నేడు అదాని డేటా సెంటర్కు దేవస్థానం భూమిని ఇవ్వాలని సింహాద్రప్పన్న రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పాడా అని ప్రశ్నించారు. ఈ డేటా సెంటర్ వలన సింహాద్రప్పన్న దర్శనానికి కూడా భక్తులు తగ్గిపోయే ప్రమాదముందని హెచ్చరించారు. తక్షణమే డేటా సెంటర్ కేటాయించిన అనుమతులు రద్దుచేయాలని డిమాండ్ చేసారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జోన్ కార్యదర్శి వి. కృష్ణారావు, నాయకులు డి.అప్పలరాజు, వి.నరేంద్రకుమార్, పి.శంకరరావు,నాగరాజు, ఆర్.రమణమ్మ,కుమారి, కాంత,పి వెంకటరావు, ఐసి నాయుడు,పి.మణి, ఎం.వి.త్రినాథం,అనపర్తి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 9 వ తేదీన మండల సర్వసభ్య సమావేశం...

- ఎంపీడీవో ఎం.సత్య శ్రీనివాస్...



**నాతవరం,పెన్ పవర్ (జూన్ 03):** జూన్ 9వ తేదీన మంగళవారం ఉదయం 10 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని బుధవారం మండల అభివృద్ధి అధికారి ఎం.సత్య శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా సత్య శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మండల ప్రజా ప్రతినిధులు,ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులంతా పూర్తి సమాచారంతో హాజరుకావాలని తెలియజేశారు.

## "ఈ నెల 5న అంగన్వాడి హెల్పర్ అభ్యర్థులకు కాల్ లెటర్స్ "

- కొయ్యూరు ఐసిడిఎస్ సిడిపిఓ ఎల్. దేవామణి వెల్లడి



**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 3 :** మండలంలో ఖాళీగా ఉన్న 37 అంగన్వాడి ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూ కు సంబంధించిన కాల్ లెటర్స్ ఈ నెల ఐదున ఇవ్వనున్నట్లు ఐసిడిఎస్ సిడిపిఓ ఎల్. దేవమణి తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా స్థానిక విలేకరులకు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలో ఖాళీగా ఉన్న 37ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల ఐదున ఐసిడిఎస్ కార్యాలయానికి వచ్చి కాల్ లెటర్స్ తీసుకుంటారని ఆమె తెలిపారు. కాల్ లెటర్స్ తీసుకున్న అభ్యర్థులు ఈనెల 17న పాడేరు సబ్ కలెక్టర్ కార్యాలయానికి9:30 నిమిషములకు హాజరు అవ్వాలి అన్నారు. అనంతరం ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని ఆమె తెలిపారు.

# 85వ వార్డు సమస్యలపై దృష్టి పెట్టిన టిడిపి శ్రేణులు




**కూర్మాన పాలెం: పెన్ పవర్, జూన్ 03:**తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు నెలకు మొదటి బుధవారం యూనిట్ స్థాయిలో ఉన్న బూతుల్లోనూ, రెండవ బుధవారం వాటి స్థాయిలోని, మూడవ బుధవారం నియోజకవర్గ స్థాయిలోని, మూడు నెలల్లో ఒకసారి నాలుగో బుధవారం పార్లమెంట్ స్థాయిలోని కార్యక్రమాలు నిర్వహించుటకు ఒక క్యాలెండర్ ని రిలేట్ చేయడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు 85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు , ఇన్చార్జ్ కర్రి దేశేంద్ర ఆధ్వర్యంలో 85 వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సంబంధించి వార్డు సమస్యల పైన అభివృద్ధి పనుల పైన ఫార్మాసిటీ కాలనీలో సమీక్ష చేయడం జరిగింది. ఈ సందర్భంగా దశేంద్ర మాట్లాడుతూ పార్టీ ఇచ్చినటువంటి ఆదేశాలు తూచా తప్పకుండా ప్రతి ఒక్కరు కూడా పాటించాలని, కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం అభివృద్ధి పనులు ప్రజల్లో ఇంటింటికి లోతుగా తీసుకెళ్లాలని, వాటర్ లిస్టు సంబంధించి, సరే సర్వేలో బిఎల్ అందరూ పాల్గొని ఎటువంటి అవకతవకలు జరగకుండా చూడాలని ఆదేశించారు. మాజీ కార్పొరేటర్ ఎల్లపు వరలక్ష్మి ప్రసాద్ మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వంలో కార్పొరేటర్ గా పనిచేసినప్పటికీ ఎటువంటి అభివృద్ధి చేయలేకపోయామని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక అభివృద్ధి పనులు సంక్షేమం చేయడం జరిగిందని ఇటువంటి ప్రభుత్వంలో నేను కొనసాగడం నాకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. తదనంతరం పల్లా శ్రీనివాసరావు దంపతుల పెళ్లిరోజు సందర్భంగా కేక్ కట్ చేసి క్రాకర్స్ తో సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్-1 ఇన్చార్జ్ కర్రి అప్పలరాజు, వార్డు ప్రధాన కార్యదర్శి విందుల రాజు, హాస్పిటల్ డైరెక్టర్స్ డొక్కా రమేష్ , రవణమ్మ నూకరాజు , కొర్రాయి జగదీష్, మెల్లి కోటి, తెలుగు యువత అధ్యక్షుడు బండారు చందు రమేష్, అండిబోయిన మంగరాజు, సిమ్మిటి అర్జున, శివరామకృష్ణ, గొల్లవిల్లి నూకరాజు,ఈగల పోలినాయుడు, ఉరుకూటి అప్పలరాజు, మేడిశెట్టి వెంకటేశ్వరరావు, పాముల వసంత్ ,కరణం అప్పారావు, తలారి శ్రీను, వైయస్ నాయుడు, కర్రి తలుపుల నాయుడు, దుల్ల చెల్లారావు, పాలవలస ఈశ్వరరావు, కర్రి అప్పలరాజు, సంద్రానా నర్సింగరావు, ఏదూరి నరేంద్ర, కే యం నాయుడు, కడవల శ్రీను,పెయిలా నర్సింగరావు, మత్తుర్తి శ్రీను, ఎదూరి కనకారావు, బొట్ట దేవుడు, గాజువాక మహిళా ఉపాధ్యక్షురాలు గంతకోరు సత్యవతి, వార్డ్ మహిళా అధ్యక్షురాలు గీతా అన్నపూర్ణ, జనరల్ సెక్రెటరీ రావాడ శిరీష, పట్టా పైడిరత్నం, పల్లా హైమా, గోపిశెట్టి పద్మ, ఈగల లోకేశ్వరి, ప్రకృతి భవాని, బూత్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## వ్యవసాయ భూముల్లో రసాయన ఎరువులు తగ్గించాలి

* మండల వ్యవసాయ అధికారి శివరామ ప్రసాద్



**కొయ్యూరు,పెన్ పవర్ జూన్ 3:** భవిష్యత్తు తరాల కోసం వ్యవసాయ సాగులో రసాయన ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకం పెంచాలని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. బుధవారం మండలంలో చిట్టింపాడు రామన్నపాలెం గ్రామాల్లో ఖేత్ బచావో అభియాన్ 2026 నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో శివరామ ప్రసాద్ మాట్లాడుతూ... భూమిని ఆరోగ్యవంతంగా ఉండేందుకు పరిరక్షించుకోవాలని అలాగే సిఫార్సు చేసిన మందులు ఎరువులు తగిన మోతాదులో వెయ్యాలన్నారు. ముఖ్యంగా పచ్చిరొట్ట ఎరువులు జీవన వెలుగులు, వినియోగం నత్రజని అధికంగా వాడడం నీటిని పొదుపుగా వాడటం పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం మండలంలో అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఈ నెల 30 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సహాయ అధికారి శశాంక్ పాల్గొన్నారు

## 32 గ్రామాల్లో తొలి విడత రీ సర్వే




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్ 3:** రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రీ సర్వే ప్రాజెక్టులో భాగంగా గూడెం కొత్తవీధి మండలంలోని 32 గ్రామాల్లో తొలి విడతగా రీ సర్వే నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారు చేసినట్లు తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో రీ సర్వే ప్రాజెక్టుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా బుధవారం జాజిపాకలు గ్రామంలో రైతులతో అవగాహన సదస్సు,ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్వేయర్ చంద్ర కళ,రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## 91వ వార్డు, లక్ష్మీనగర్లో టీడీపీ క్లస్టర్ సమావేశం



**వార్డు సమస్యలు, పెండింగ్ పనులు, సూపర్-6 పథకాలపై విస్తృత చర్చ**

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జూన్ 3 :**తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం విశాఖపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు మార్గదర్శకత్వంలో 91వ వార్డులో క్లస్టర్-1 పరిధిలో పార్టీ కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు.

క్లస్టర్-1 యూనిట్-39 ఇన్చార్జి నారిపిన్ని భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో వార్డు అధ్యక్షుడు నారిపిన్ని సత్తిరాజు, కార్యదర్శి పట్నాల అరుణ్ కుమార్, క్లస్టర్ ప్రతినిధి నరవ అనూషతో పాటు బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 91వ వార్డులోని క్లస్టర్-1 పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, అభివృద్ధి పనుల పురోగతి, ఇంకా పూర్తికావాల్సిన పెండింగ్ పనులపై సమగ్రంగా చర్చించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు అవసరమైన చర్యలపై అభిప్రాయాలను పంచుకున్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్-6 పథకాల ప్రయోజనాలను ప్రతి ఇంటికీ చేరవేసేలా పార్టీ శ్రేణులు పనిచేయాలని నిర్ణయించారు. పథకాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి లబ్ధి చేకూరేలా కృషి చేయాలని నాయకులు సూచించారు.

పార్టీ బలోపేతం, బూత్ స్థాయి కార్యాచరణ, ప్రజా సమస్యల పరిష్కారంలో పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ఈ సమావేశంలో ప్రస్తావించారు. ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగిస్తూ వారి సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బంగారు తులసిరామ్, అలజంగి శ్రీను, బొత్స శ్రీను, బోనాల రామకృష్ణ, రాము, శివ, ఎలుసురి శివ, నాని, కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. సమావేశం విజయవంతంగా ముగిసింది.

## రాష్ట్ర ప్రభుత్వం వెన్నుపోటుకు రెండేళ్లు






* రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం
* వైసిపి పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్
* రాంపురం పార్టీ కార్యాలయంలో పోస్టర్, బుక్‌లెట్ ఆవిష్కరణ

**పెందుర్తి, పెన్ పవర్, జూన్ 3 :** స్థానిక పెందుర్తి మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్, పెందుర్తి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్ రాజ్ ఆధ్వర్యంలో రాంపురం పార్టీ కార్యాలయంలో "వెన్నుపోటుకు రెండేళ్లు" పోస్టర్, బుక్‌లెట్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో పోస్టర్‌ను ఆవిష్కరించిన అదీప్ రాజ్, రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వ పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని, సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తూ ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా అదీప్ రాజ్ మాట్లాడుతూ ప్రజలకు వాస్తవ పరిస్థితులను తెలియజేయడం కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా జూన్ 4న మండల కేంద్రాల్లో నిరసనలు, జూన్ 8, 9 తేదీల్లో టౌన్ హాల్ సమావేశాలు, జూన్ 12న పెందుర్తి కూడలిలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం చేసిన హామీల అమలు, సంక్షేమ పథకాల పరిస్థితి, ప్రజా సమస్యలపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని చెప్పారు. పార్టీ నాయకులు, ప్రజలు, మేధావులు, యువత, విద్యార్థులు, సంక్షేమ పథకాల బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బైలపూడి భగవాన్ జయరామ్, సర్గడం చిన్న అప్పలనాయుడు, పైలా శ్రీనివాసరావు, గండి రవికుమార్, బొకం రామానాయుడు, కోతన రాము, సబ్బవరపు ముత్యాల నాయుడు, కోడిగుడ్ల దేవి సాంబ, పాలిశెట్టి సురేష్ రాజ్, కాపుశెట్టి శేషుబాబు, ఐడి బాబు, గొర్ల రాజేష్, బొడ్డపల్లి హేమంత్ కుమార్, కర్రి బాబు, కోన రామారావు, మోపాడ అప్పారావు, చొప్పా నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ వార్డుల అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, మహిళా విభాగ ప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై పోరాటం, ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లో చైతన్యం కల్పించే దిశగా రానున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుపై నిరసనలు చేపట్టాలి- వామపక్ష పార్టీల పిలుపు.



**చింతపల్లి పెన్ పవర్ జూన్ 3.** పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల వరుస పెంపునకు నిరసనగా జూన్ 1 నుండి జూన్ 6వ తేదీ వరకు నిర్వహించే ప్రచార ఆందోళనలను విజయవంతం చేయాలని వామపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి అప్పలనరస, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పొట్టిగా సత్యనారాయణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కిలో సురేంద్రలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మే నెలలో కేవలం 11 రోజుల వ్యవధిలో నాలుగు సార్లు పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను పెంచి సామాన్య ప్రజలపై అధిక భారాన్ని మోపిందని విమర్శించారు. మే 15వ తారీఖున లీటర్ పెట్రోల్ కు మూడు రూపాయల చొప్పున పెంపు చేయగా మే 19న 90 పైసలు మే 23న 87 పైసలు పెంచాలని అలాగే డీజిల్ పై 90 పైసలు మే 25న పెట్రోల్ పై 86 పైసలు డీజిల్ పై 83 పైసలు పెంచినట్లు తెలిపారు. అలాగే వంట గ్యాస్ ధరలు భారీగా పెంచడం వల్ల చిన్న వ్యాపారులు మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దీంతో నిత్యవసర వస్తువుల ధరలు భారీగా పెరిగి ప్రజల జీవన వ్యయం అధికమైందని వాపోయారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన ఇంధన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు జూన్ 1 నుంచి 6 వరకు చేపట్టనున్న ప్రచార ఆందోళన కార్యక్రమాలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వామపక్ష పార్టీల నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు సెగ్గే పోతురాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వంపురంగి బుజ్జిబాబు, సిపిఎం పార్టీ చింతపల్లి మండల కార్యదర్శి పాంగి ధనుంజయ్, మండల కమిటీ సభ్యులు సాగిన చిరంజీవి, బాకూరు కోటేశ్వరరావు పాల్గొన్నారు.ద

## "ఆశ్రమాల్లో" విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు గ్రామాల బాట...!



**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 3:** మన్యంలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు గ్రామాల బాట పడుతున్నారు. మండలంలో పి మాకవరం గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో 5వ తరగతి 59, 6వ తరగతి 56, 7వ తరగతి 30,8వ తరగతి 36, తొమ్మిదవ తరగతి 36, 10వ తరగతి 26 సీట్లు భర్తీ చేయాలని ఉన్నతాధికారి నుండి ఆదేశాలు పాఠశాల యాజమాన్యానికి అందాయి దీంతో గత రెండు రోజుల నుండి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరూ వివిధ మండలాల్లో మారుమూల గ్రామాల్లో సైతం తిరుగుతూ విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించేందుకు అష్ట కష్టాలు పడుతున్నారు. విడవమంటే పాముకు కోపం కర్వం అంటే కప్పకి కోపం అనే విధంగా ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పరిస్థితి నెలకొంది. ఎండనక వాన అనక వివిధ గ్రామాల్లో ఉపాధ్యాయులు పర్యటిస్తున్నప్పటికీ ఇప్పటికే వివిధ పాఠశాలల్లో జాయిన్ చెయ్యడం జరిగిందని విద్యార్థులు తల్లిదండ్రులు చెప్పడంతో ఉపాధ్యాయులు వెను తిరుగుతున్నారు. ఏది ఏమైనప్పటికీ పాఠశాలల ప్రారంభమయ్యే లోపల ఖాళీలు భర్తీ చేసినందుకు ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి చేస్తున్నారు.

## మల్కాపురం జీవీఎంసీ హైస్కూల్‌లో ఆరో తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల పంపిణీ ప్రారంభం

**ములగాడ, పెన్ పవర్, జూన్ 03 :** ప్రాథమిక పాఠశాలల్లో ఐదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు శుభవార్త. మల్కాపురం జీవీఎంసీ హైస్కూల్‌లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆరో తరగతి ప్రవేశాల కోసం దర ఖాస్తుల పంపిణీ ప్రారంభమైనట్లు పాఠశాల యా జమాన్యం వెల్లడించింది. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడంలో ముందం జలో ఉన్న ఈ పాఠశాలలో ప్రవేశం పొందాల నుకునే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అవస రమైన ధ్రువపత్రాలతో పాఠశాలను సంప్రదించి దరఖాస్తులు పొందవచ్చని తెలిపారు. అనుభ వజ్ఞులైన ఉపాధ్యాయులు, మెరుగైన మౌలిక వసతులు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అను కూలమైన వాతావరణం కల్పిస్తున్న మల్కాపు రం జీవీఎంసీ హైస్కూల్‌లో ప్రవేశాల కోసం ఆ సక్తి గల విద్యార్థులు త్వరితగతిన దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల యాజమాన్యం సూచిం చింది.

విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరింది.



# భానుడి వేడి...వాయుదేవుడి వేగం... వరుణుడి గర్జన





- పిడుగుల మోతతో దద్దరిల్లిన కొయ్యూరు

**కొయ్యూరు, పెన్ పవర్ మే 3:**కొయ్యూరు మండలంలో మంగళవారం ప్రకృతి తన విశ్వరూపాన్ని ప్రదర్శించింది. ఉదయం నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తూ 40 నుంచి 42 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలు ఉక్కపోతతో అల్లాడిపోయారు. తీవ్ర ఎండల కారణంగా రహదారులు నిర్మానుష్యంగా మారగా, అత్యవసర పనులు మినహా ప్రజలు బయటకు రావడానికి ఇబ్బందులు పడ్డారు.

సాయంత్రం 4:30 గంటల ప్రాంతంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచి చెట్లు, విద్యుత్ తీగలు బలంగా ఊగిసలాడాయి. అనంతరం భారీ మేఘాలు కమ్ముకుని ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది.ప్రతి మూడు నుంచి నాలుగు నిమిషాలకు ఒకసారి భీకర పిడుగులు పడుతుండటంతో మండల ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. పిడుగుల శబ్దానికి ఇళ్లు దద్దరిల్లిపోయాయని, విద్యుత్ షాక్ తరంగాల మాదిరిగా ప్రకంపనలు అనుభూతి చెందామని పలువురు స్థానికులు తెలిపారు. చిన్నారులు, వృద్ధులు తీవ్ర భయంతో ఇళ్లలోనే గడిపారు.ఉదయం భానుడి భగభగలు, సాయంత్రం వాయుదేవుడి వేగం, అనంతరం వరుణుడి గర్జనతో కొయ్యూరు మండలంలో ఒకే రోజు మూడు రకాల వాతావరణ పరిస్థితులు కనిపించాయి. ప్రకృతి సృష్టించిన ఈ వినూత్న వాతావరణ మార్పులు ప్రజలను ఆశ్చర్యానికి గురిచేయడంతో పాటు కొంతసేపు బిక్కుబిక్కుమంటూ గడిపేలా చేశాయి.



# స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేదాం..!



**టీడీపీ క్లస్టర్ ఇంఛార్జ్ జన్ని మత్స్య రాజు దొర**

**హుకుంపేట పెన్ పవర్ జూన్ 3 :**అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం మండలం హుకుంపేట మండలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మరియు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా.శ్రీనివాసరావు ఆదేశాలు మరియు టీడీపీ అరకు నియోజకవర్గం ఇంఛార్జ్ సియ్యారి దొన్ను దొర ఆదేశాలు మేరకు హుకుంపేట మండలం క్లస్టర్ 06-05 జన్ని మత్స్య రాజు దొర ఆధ్వర్యంలో,తెలుగు దేశం పార్టీ భూత్ స్థాయి, యూనిట్ స్థాయి, మొదటి బుధవారం సమావేశం జరిగింది.ఈ సమావేశం లో తెలుగు దేశం పార్టీ ఆదేశాల మేరకు,కార్యకర్తలకు ఓటర్లు లకు అనుసంధానం కలిగి ఉండాలి, ప్రతి ఓటరు ఇంటికి వెళ్ళి పరిశీలన చేయాలని హుకుంపేట మండల క్లస్టర్ ఇంఛార్జ్ జన్ని మత్స్య రాజు అన్నారు ,ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సతక.బొంజుబాబు, టీడీపీ సీనియర్ నాయకులు పాడి బాల్లన్న,మాజీ ఎంపీటీసీ అరకు అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు సిరగం, సూర్య కాంతం, పార్లమెంటు టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు పట్టిబొయిని, శంకర్ నాయుడు, క్లస్టర్ కో కన్వీనర్ పాడి సుమన్, గ్రామ కమిటీ అధ్యక్షులు, కొర్ర నరసింగరావు,కర్రి బాబు, శ్రీనాథ్, మండల నాయకులు, యూనిట్ ఇంఛార్జ్ లు, బూత్ ఇంచార్జ్ లు, పాల్గొన్నారు.

# బోండ్రుగూడలో నూతన అంగన్వాడి భవనం ప్రారంభం

- 12 లక్షల రూపాయలతో నూతన అంగన్వాడి భవనం నిర్మాణం.
- ఐ సి డి ఎస్ సిడిపిఓ యు విమల కుమారి.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్ 03.**మండలంలో గల జోలపుట్టు పంచాయతీ, బోండ్రుగూడ గ్రామంలో నూతన అంగన్వాడి భవనాన్ని ఐసిడిఎస్ సిడిపిఓ యు విమల కుమారి, స్థానిక ఎంపిటిసి బజ్జంగి కమల చెట్టు మీదుగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ.. నీతి ఆయోగ్ నిధులు 12 లక్షల రూపాపాయలతో నూతనముగా నిర్మించడం జరిగిందన్నారు. గర్భిణీ స్త్రీలు, కిశోరా బాలికలు ఆరోగ్యాంగా ఉండటానికి ప్రతినెలా ఇచ్చే అంగన్వాడి సరుకులు తీసుకోవాలని, ఫ్రీ స్కూల్ పిల్లలు, అంగన్వాడీ సెంటర్ కు వచ్చి పిల్లలు ఆరోగ్యంగా ఉండటానికి కొన్ని సూచనలు ఇచ్చారు. నూతన అంగన్వాడీ భవనం నిర్మించడం వల్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్స్ కొండమ్మ, తోటి సూపర్ వైజర్స్, పెసా ఉపాధ్యక్షులు జల్ల దామోదరం, వైసీపీ జిల్లా కోఆర్డినేటర్ జగబందు, మాజీ సర్పంచ్ నీలకంఠం, శుక్ర, భగత్ రామ్, నకులుడు, దోయితారి, శ్యాము, ఆదినారాయణ, కృష్ణ మొంగు, దొర, గురు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఆదిత్య విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'ఏఐ టూల్స్ బై కేపీఎంజీ'అనే అంశంపై వర్క్ షాప్





**గండేపల్లి, పెన్ పవర్, జూన్, 3:**గండేపల్లి మండలం సూరంపాలెం లో గల ఆదిత్య విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'ఏఐ టూల్స్ బై కేపీఎంజీ'అనే అంశంపై మూడు రోజుల అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమం (ఎఫ్ డి పి ) ఘనంగా ప్రారంభమైంది అని డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్‌గా అమిత్ చౌదరి మరియు ఆయుష్మాన్ ఘోష్ పాల్గొని శిక్షణ అందించారు. మొదటి రోజు ఆదిత్య విశ్వవిద్యాలయంలో వివిధ రకాల ఏఐ పరికరాలు (ఏఐ టూల్స్ ) మరియు వాటి ఉపయోగాలు గురించి వివరించారు. ప్రస్తుత సమాజంలో, ముఖ్యంగా విద్యా బోధనా రంగంలో ఏఐ టూల్స్ పాత్ర ఎంత ముఖ్యమైనదో వారు క్లుప్తంగా తెలియజేశారు. ఈ రోజుల్లో 'ప్రాంప్ట్ ఇంజినీరింగ్' అనే అంశంపై అధ్యాపకులు పట్టు సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈ రంగంలో చేసిన పరిశోధనలు భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడతాయని నిపుణులు ఉదాహరణలతో వివరించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఆదిత్య విశ్వవిద్యాలయానికి చెందిన సుమారు 100 మంది అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం అధ్యాపకులు తమకు ఉన్న పలు సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో-చాన్సెలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి, వైస్-చాన్సలర్ డా. ఎం. బి. శ్రీనివాస్, ప్రో వైస్-చాన్సలర్ (అకాడమిక్స్) డా. ఎస్. రమాశ్రీ, ప్రో వైస్ చాన్సెలర్ (ఇంజనీరింగ్ మరియు సైన్సెస్) డా. ఎ. రమేష్, రిజిస్ట్రార్ డా. జి. సురేష్, స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ అసోసియేట్ డీన్ డా. ఎం.వి. రాజేష్, ఫ్రెష్మన్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్అసోసియేట్ డీన్,డా.ఎ.వానతి, పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన నిర్వాహకులకు నేడు ప్రత్యేక శిక్షణ

- అగ్నిప్రమాదాల నివారణపై ఫైర్ సిబ్బందితో ప్రత్యక్ష ప్రదర్శన



**పెన్ పవర్ ఆత్రేయపురం జూన్ 3:**ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు విద్యార్థులకు సురక్షితమైన ఆహారం అందించే లక్ష్యంతో మధ్యాహ్న భోజన నిర్వాహకులు, సహాయక సిబ్బందికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖాధికారులు పి. వరప్రసాదరావు, ఎ. సత్యనారాయణ తెలిపారు.గురువారం (జూన్ 4) ఉదయం 9 గంటలకు ఉచ్చిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ ఒక రోజు శిక్షణా కార్యక్రమం జరగనుంది. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన నిర్వాహకులు, వంట కార్మికులు, సహాయక సిబ్బంది ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు.

ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలో పాటించాల్సిన నిబంధనలు, ఆహార పదార్థాల నిల్వ, నాణ్యత ప్రమాణాలు, పరిశుభ్రత, విద్యార్థులకు అందించే భోజనం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారుల ద్వారా అవగాహన కల్పించనున్నారు. అలాగే వంటశాలల్లో ప్రమాదాలు జరగకుండా పాటించాల్సిన భద్రతా ప్రమాణాలపై కూడా ప్రత్యేకంగా సూచనలు ఇవ్వనున్నారు.ముఖ్యంగా వంట జరుగుతున్న సమయంలో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ఎలా స్పందించాలి, ప్రమాదాలను ఎలా నివారించాలి, ప్రాథమిక రక్షణ చర్యలు ఏమిటి వంటి అంశాలపై అగ్నిమాపక శాఖ సిబ్బంది ప్రత్యక్ష ప్రదర్శన (డెమో) నిర్వహించనున్నారు. అగ్నిమాపక పరికరాల వినియోగం, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలను నిర్వాహకులకు వివరించనున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో ఈ శిక్షణ కార్యక్రమం ఉపయోగకరంగా ఉంటుందని విద్యాశాఖ అధికారులు తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న ప్రతి నిర్వాహకుడు, సహాయక సిబ్బంది తప్పనిసరిగా హాజరై శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాల వంటశాలల్లో భద్రతా ప్రమాణాలు మరింత మెరుగుపడటంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన సేవలు అందించడానికి దోహదపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## జగన్మోహిని కేశవస్వామిని దర్శించుకున్న భక్తులు

- అన్నదానానికి 6,116 రూ విరాళం






**పెన్ పవర్ ఆత్రేయపురం జూన్ 3:**కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వెలసిన ప్రాచీన ప్రసిద్ధి గాంచిన శ్రీ జగన్మోహిని కేశవస్వామి ఆలయంలో బుధవారం వేకోజమున స్వామి వారి మేలుకొలుపు సేవ సుప్రభాత సేవ అలంకారం ఉత్సవం అత్యంత వైభవంగా అర్చకులు నిర్వహించారు 11వ శతాబ్దానికి చెందిన ఈ ఆలయం తన విశిష్టతతో దేశ విదేశాల భక్తులను ఆకర్షిస్తోంది. స్వామివారు ముందు భాగంలో మహావిష్ణు రూపంలో, వెనుక భాగంలో జగన్మోహిని రూపంలో దర్శనమివ్వడం ఈ క్షేత్రానికి ప్రత్యేకతగా నిలిచింది. అలాగే స్వామివారి పాదాల మధ్య నుంచి నిత్యం జలధార ఉబికి రావడం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది.

బుధవారం సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఐదు వరుస బుధవారాలు ఐదు ప్రదక్షిణలు చేస్తే కోరుకున్న కోరికలు నెరవేరుతాయనే విశ్వాసంతో భక్తులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన నిత్య అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా దువ్వాడ గ్రామానికి చెందిన శెట్టి రాంబాబు, అరుణకుమారి దంపతులు ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవస్వామి, గోపాలస్వామివారిని దర్శించుకుని ఆలయంలో జరుగుతున్న నిత్య అన్నదాన కార్యక్రమానికి రూ.6,116 విరాళంగా అందజేశారు. వారికి ఆలయ వేదపండితులు వెంకట అవధాని వేదాశీర్వచనం అందించగా, ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు స్వామివారి చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌ఛార్జి ఈవో ద్వారపురెడ్డి సురేష్‌బాబు, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు. ర్యాలి క్షేత్ర మహిమను తెలుసుకున్న భక్తులు రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా దేశ విదేశాల నుంచి కూడా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com